
తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.



VINAYAKA CHAVITHI AUG 25

TFAS CELEBRATES DEEEPAVALI FESTIVAL OCTOBER 24

TFAS HOME PAGE
infostarinc.com/tfas/

Bulk Rate
US Postage
Paid
Permit # 55
Somerset, NJ

Address Correction Requested

AUGUST/SEPTEMBER 1998

ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com


On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

On Other Days By Appointment Only



1096/997

FROM THE PRESIDENT...

తెలుగు జ్యోతి పాఠకులకు,

భారత స్వాతంత్ర్య దిన శుభాకాంక్షలు. భగవద్గీతకు పుట్టినిల్లైన భరతఖండం మన జన్మభూమి కావడం భారతీయుల సుకృతం.

జూలై 25న తేదీన తె.క.స. ఆధ్వర్యంలో సినీ కళాకారుల (శరత్‌బాబు బృందం) సజీవ ప్రదర్శన విజయవంతంగా జరిగింది. చాలా తక్కువ వ్యవధిలో కార్యక్రమం చేపట్టినా 325 మంది ప్రేక్షకులు రాగలిగారు. కళాకారులందరూ కూడ న్యూజర్సి లోని తెలుగువారి ప్రోత్సాహానికి సంతసించారు. ఆగస్టు 2వ తేదీన వనభోజనం జరిగింది. 175 మంది తెలుగువారు తోటలో కలిసి ఆట పాటలతో ఆనందించారు. ఆరోజున సమృద్ధిగా భోజనం తయారు చేసిన అన్నపూర్ణలందరికీ తె.క.స. కార్యవర్గం కృతజ్ఞతలందిస్తున్నది. పిక్నిక్ ఫ్లయర్ తయారు చేయడం మొదలు, బైబైలు చెప్పి వెళ్ళేవరకూ పూర్తి నిర్వహరణ భారం యువతరం చేపట్టి, జయప్రదంగా నడపడం యిందులోని ప్రత్యేకత. నవతరపు సామర్థ్యం చూచిన అయిదు పదుల ఆంధ్రలందరూ మన కళాసమితికి మంచి భవిష్యత్తు వున్నదని తెలుసుకున్నారు.

తెలుగుజ్యోతికి విరాళాలను కోరుతూ సంపాదక వర్గం పంపిన అభ్యర్థననందరూ చదివే వుంటారు. అభ్యర్థనతో పాటు తెలుగు జ్యోతి ప్రశ్నాపత్రం కూడ పంపినాము. అందులో కేవలం 15 మాత్రమే (3) తిరిగి వచ్చినవి. చేసి సాహితీపరంగా సాము పట్టి పత్రిక మరింత జనరంజకముగా తయారు చేయాలని మా అభిప్రాయం. మిత్రులందరూ సహృదయంతో తెలుగు జ్యోతిలో ప్రచురితమైన ప్రశ్నా పత్రమును పూర్తి చేసి పంపవలసినదిగా కోరుతున్నాము. మీ సద్విమర్శ మాకెంతో అవసరం.

శ్రీరఘునాథ్‌గారు అభ్యర్థన పత్రంలో సభ్యులందరినీ 200 డాలర్లు పంపవలసినదిగా కోరినారు. అది ఒకానొక ఆలోచన మాత్రమే! మనసున్నవారు వెయ్యి డాలర్లు విరాళమిచ్చి రాజపోషకులు కావచ్చు లేదా యధాశక్తి వందడాలర్లు పంపి మిత్రులుగానూ మిగిలిపోవచ్చు. వీలయినంతవరకూ సభ్యులందరూ పేట్రనులుగా మారితే (200 డాలర్లు) అడుగడుగునా చేయి చాచకుండా, కనీసం మరో దశాబ్దం వరకూ మన కళా సమితి ఆర్థికంగా బలిష్ఠంగా వుంటుంది. మరొక్కమాట – నెలనెలా తెలుగు జ్యోతిని ప్రచురించ లేక పోవచ్చు కానీ కళాసమితి యిప్పటికీ, ఎప్పటికీ కళకళలాడుతూనే వుంటుంది.

'అమ్మ'యినా అడగందే పెట్టదంటారు. అరమరికలు లేకుండా ఆర్థిక పరిస్థితులను తెలియజేసాను. నా అంతరంగాన్ని, ఆవేదనను అవగాహన చేసుకుని, ఆంధ్రమాత ఆత్మాభిమానాన్ని అర్థం చేసుకున్న ఆత్మీయులు, అడుగకుండానే ఆపేక్షతో అడుగు ముందుకు వేసి, తమ సాయాన్ని అందజేసి ఆదుకుంటున్నారు. వారి ఆదరణకు మా తె.క.స. ధన్యవాదములు.

వృద్ధులను పసిపిల్లలతో పోల్చడంలోని ఆంతర్యం ఆకళింపు చేసుకోవాలంటే యీదేశంలోని నర్సింగ్ హోములు చూడాలి. తల్లి తండ్రుల బుణం తీర్చుకోలేమంటారు. పసితనంలో మన తల్లితండ్రులు మనకు చేసిన సేవను గుర్తుంచుకుని, వారు మంచాన పడినపుడు అదేవిధంగా మనం చేయగలిగితే బుణ విముక్తులమవుతాం. 'జనీ జన్మ భూమీశ్చ స్వర్గాదపి గరీయసీ', కానీ మాతృ మూర్తికీ మాతృభూమికీ దూరమవడం ప్రవాసాంధ్రుల దురదృష్టం. మనకంటూ మిగిలింది మాతృభాష మాత్రమే మరచిపోవాలనీ, మరచిపోయామనీ మనసును మభ్య పెట్టుకున్నా, మరువ లేనిది – మధురమైనది. వృత్తిరీత్యా నేను 80–90 సంll‌లు దాటిన వృద్ధురాండ్రను ఎందరినో చూస్తుంటాను. కాళ్ళు చేతులు పడిపోయి, మెదడు పనిచేయక, అపస్మారకంలో మంచాన వున్న వారందరూ కూడ అర్థంలేని, అర్థంకాని భాషలో పసి పిల్లలలా పదే పదే పలువరిస్తుంటారు. ఆస్థితిలో, ఆ పరిస్థితిలో రాజు పేద వ్యత్యాసం లేదు. ఆ పలవరింతలలో ఫ్రెంచ్, ఇటాలియన్, స్పానిష్, రష్యన్ వగైరా భాషలను గుర్తించ గలము. అది ఆంగ్లభాష కాదు, అది వారి మాతృభాష. మాటలాడ కలిగిన వారందరూ కూడ అవసాన దశలో, ఆఖరి శ్వాస వదిలే వరకూ పలికే తుది మాట. అమ్మ నేర్పిన తొలిమాట, అదే మాతృభాష. మాతృభాషలోని మహత్వనికి యిదో తార్కాణం.

ఆంధ్రేతరుల మధ్య నివసిస్తున్నా, ప్రవాసాంధ్రులందరినీ ఒక్కటి చేసే తెలుగు భాష మన మాతృభాష. తెలుగు భాషకు ప్రతిరూపం తెలుగు జ్యోతి. యీ భాషను యీ జ్యోతిని ఆరిపోకుండా కాపాడి మాతృ బుణం తీర్చుకోవడం మనందరి కర్తవ్యం. దానం, యజ్ఞం, తపస్సు యీ మూడింటిలో అందరికీ సులువైనది దానం. దానమిచ్చే చేయి పై స్థానంలో వుంటే, దాన మందుకునే చేయి క్రింది స్థానంలో వుంటుంది. దానం ధర్మమే వేదాల నీతి సారం. యిండియా నుండి వచ్చిన సినీ తారలకు, కళాకారులకు విరాళాలు ప్రోగు చేసి పేరు తెచ్చుకునే కన్నా, మాతృభాషలోని చక్కని సాహిత్యం, కన్నతల్లి ప్రేమలా మంచి గంధంలా మనసును చల్లబరుస్తుంది. మనకోసం, మన పత్రికకోసం మనమందరం యిస్తున్న విరాళం, మన కన్నులముందే వుండి, నెల నెలా తెలుగు జ్యోతి రూపంలో కనిపిస్తుంది. ఒక్కసారి నిశితంగా ఆలోచించండి. యీ జగతిని ఎందరో రాజులు, రారాజులు పాలించారు. కానీ వారిని తలిచేవారెవ్వరు?

'నడమంత్రపు సిరిని నమ్మగరాదు – కలగా కరిగిపోయేది. దయతో చేసిన దానము, ధర్మము రాతల పేరే నిలిచేది'.

–జనని

GRAND PATRONS!
($1000 donors)

TFAS salutes the following Grand Patron members of TFAS:

Ranjana and Chitti R. Moorthy, NY
Arundhati and Ram Gupta, NJ
Bharati and Murty P. Bhavaraju, NJ

We sincerely appreciate and thank you for your donation and support.

****

Dr. జ్యోతి రావు గారి కన్నతల్లి, శ్రీమతి వెలిదండ సరోజినీ దేవి (వయస్సు 75 సంll) సంవత్సర కాలంగా అమెరికాలో వుంటూ తన మనుమలు కానుకగా యిచ్చిన ధనము తె.క.స.కు.500డాలర్లు విరాళము చేసిరి. వీరికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.

We will acknowledge the new Patron members and other donors in the next issue.

- TFAS

Board of Trustees
1998 & 1999

President
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

Vice President
Dr. Rama K. Narra
P: (732) 828-8268
F: (732) 828-9222
narrark@aol.com

Secretary
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

Treasurer
Mr. Rao. P. Potharlanka
P: (973) 927-5605
rao@nac.net

Committees

Annual Events
Dr. Satyam M. Upadrashta
P: (732) 329-0908
satyam_m._upadrashta
@ccmail.bms.com

Membership Services
Dr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

Special Programs
Mr. Dwarkanath Polepalle
P: (718) 969-4460

Community Affairs:
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802

Youth Affairs:
Dr. Prem Nandiwada
P: (732) 536-6375

Advisor:
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 359-7384

Year 2001 Coordinator
Dr.Rama K. Jonnada
P: (973) 267-1764
F: (973) 455-0874

తెలుగు జ్యోతి

****

సంపుటి: 15 ఆగస్టు–సెప్టెంబరు 1998 సంచిక:8

****

మామాట

జనవరి 1984 నుంచి ప్రతినెల వస్తున్న తెలుగు జ్యోతిని ఈ మాటు ఆగస్టు/సెప్టెంబరు సంచికగా ప్రచురించ వలసిన అవసరం రావడం విచారకరమైన విషయమే. ఈ నిశ్చయానికి కారణం గత రెండు నెలలనుంచీ వస్తూన్న సందేశాల ద్వారా మీకీపాటికి తెలిసే ఉంటుంది. ఈరెండు నెలల–సంచిక మీకు పంపడం ఆలశ్యం అయింది కూడ.

మేము పంపిన తెలుగు జ్యోతి ప్రశ్నా పత్రానికి వచ్చిన కొద్ది జవాబులలో జ్యోతి ప్రతి నెలా రావాలనుకున్నవారే ఎక్కువ. జవాబు పంపినవాళ్ళు కొద్ది మార్పులు సూచించినా మొత్తంమీద జ్యోతిని చదువుతూ ఆనందిస్తున్నారనే చెప్పాలి.

అయితే అసలు జవాబే పంపని వాళ్ళ సంఖ్య చాల ఎక్కువగా ఉండడం వలన నిరుత్సాహంగా ఉంది. తెలుగు జ్యోతి ఎంత తరచుగా ప్రచురించాలి, ఎంతమంది పత్రికను చూస్తున్నారు, చదువు తున్నారు, ఎటువంటి రచనలు మీకు కావాలి, ఏవిధంగా జ్యోతిని ఇంకా ఎంతో ఆకర్షనీయంగా, సభ్యులకు ఉపయోగకరంగా చేయాలి... ఇటువంటి ప్రశ్నలకు జవాబులు, consensus తెలియాలంటే మరొక 50–100 జవాబులు రావాలి. ఈ విషయంలో మౌనం అర్ధాంగీకారం కాదు, అది అభిరుచి, ఆసక్తి అంత లేకపోవడం అనికూడా అనిపిస్తుంది. మీ అభిప్రాయాలను ప్రశ్నాపత్రం –7వపేజి– ద్వారా వెంటనే పంపుతారుగా! వచ్చిన జవాబులు, ప్రచురణ వర్గం చర్చించాక ఫలితాలు, వచ్చే సంచికలో వేస్తా ము.

ఈమాటు కూడా తెలుగు జ్యోతి కొంచం చిక్కింది కాని మంచి రచనలు, వ్యాసాలు, గేయాలతో నిండి ఉంది. టైపు చెయ్యవలసిన రచనలు చాలా ఉన్నాయి. మరి మా కంప్యూటరు టైపింగ్ స్టాఫ్‌కి కూడా వేసవి శలవులు కదా! మన ఎడిటర్ రఘునాథ్‌గారు మాత్రం విదేశ పర్యటనలలో 'నోట్‌బుక్' కంప్యూటరు మీద ఎయిర్‌ప్లేన్‌లోను, ఎయిర్‌పోర్టు లోను తెలుగు జ్యోతికి రచనలను టైపుచేసి వెనక్కి 'ఇమెయిల్' చేస్తుంటారు. ఇది 'హైటెక్' అయినా, రచనలు చదువుతూంటే తెలుగు టైపు చేసే కంప్యూటరు వస్తేకాని మా యిబ్బందులు తీరవు.

...భావరాజు మూర్తి

The Telugu Fine Arts Society, Inc.
(A tax exempt and not for profit corporation)
10 Taylor Run, Holmdel, NJ 07733

తెలుగు కళా సమితి

Editor, Telugu Jyothi
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com

Associate Editor
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (973) 334-4586
F: (973) 334-9086
m.p.bhavaraju@ieee.org

Telugu Jyothi Committee:
Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr. Bose Bethanapalli, Mrs. Bharati Bhavaraju, Mr. Ramakrishna Chalikonda, Dr. Janani Krishna, Mrs. Suprabha Pavuluri, Mr. Diwakar Peri, Mr. Raghava Ponnaluri, Mr.Rao Potharlanka, Mrs.Prabha Raghunath, Dr. D. Srinivasa Rao, Dr.K.Srinivasa Rao, Dr. K.V. Rao, Dr. P. Venugopala Rao, Mr. U. Anantha Sudhakar, Dr. Sathyam Upadrashta.

విషయసూచిక

From the President / TFAS Events..... 3
మామాట..... 4
బిజి బిజి బిజి.....మంగళ కందూర్..... 5
సారస్వత సమూహం..... 6
వైజ్ఞానిక దేశ అభ్యుదయం..... కాసర్ల రంగారావు..... 6
Telugu Jyothi Questionnaire 7
ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు..... కల్లూరి శ్యామల..... 9
శ్రీకృష్ణాష్టమి..... చల్లా సత్యవతి..... 13
నవ్వండి! నవ్వించండి! ..... దూపి ధర్మారావు..... 13
ధర్మం–అధర్మం..... బేతనపల్లి బోస్..... 14
Vinayaka chavithi..... Sai Sivanand 17
TFAS Accounts 18
హైదరాబాదు లేఖ ..... ముదిగొండ శివప్రసాద్ 19
మెఱుపులు ..... వేమూరి వేంకట రామనాథం 21
అణుశక్తి ఆయుధాలు ..... కుటుంబరావు తుమ్మల 24
Rajalakshmi Awards 24
వేమన్న వేదం ..... మాడుగుల భాస్కర శర్మ 25
ఇదా నీ ప్రసాదం..... గవరసాన సత్యన్నారాయణ 25
సినిమాల్లో స్త్రీపాత్రలు ..... శుక్తిమతి 28
దేవతలు .... రఘునందన 29
మన పూజలు–ఆచారాలు..... పి. శ్రీనివాసరావు 31
Membership Application 32
Matrimonials..... 34
యువతీ..... సాయిలక్ష్మి 34

TFAS celebrates Deepavali festival on October 24 5:00 PM. Please mark your calander and join us!

****

The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.

****

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

****

బిజి బిజి బిజి

–మంగళ కందూర్,

(రెండేళ్ళ క్రితం ఆర్య వైశ్య మహిళామండలి వార్షికోత్సవంలో నేను ప్రదర్శించిన ఈ బహుపాత్రాభినయం సభికులను ఎంతగానో ఆనందపరిచింది.)

అబ్బ! ఈ వేళ పనులన్నీ అయ్యాయి ఒగంట సేపు ఏదైనా చేసుకోవచ్చు. ఏదైనా ఎందుకు? పోయిన సంవత్సరం మహిళా మండలివారు నిర్వహించిన కుట్ల పోటీకని ప్రారంభించిన ఈ టి.వి. కవర్ పూర్తి అవనే లేదు. ఈ సంవత్సరం జరిగే పోటీకైనా దీన్ని ముగించాలి. అబ్బబ్బ... అవసరానికి కనిపించవు కద ఈ కళ్ళద్దాలు. ఎక్కడని వెతకను? పని సందడిలో ఎక్కడో పెట్టివుంటాను. పోనిద్దూ, అవిలేనంత మాత్రాన కుట్టలేనా ఏమిటి? అయ్యో! సూదిలో దారం ఎక్కటమే లేదు. ఎలాగబ్బా! 5 నిముషాలనుండి ప్రయత్నిస్తున్నా ఎక్కించలేక పోతున్నా. ఎవరినైనా అడుగుదామన్నా ఇంట్లో ఎవరూ లేరు. ఆ... వుండిమాత్రం ఏం చేస్తారు? క్రితం ఏడాది జరిగినది ఫ్లాష్ బ్యాక్‌లో కెళ్ళి గుర్తు చేసుకొందామా?

ఇదిగో, అప్పుడు కూడా ఇలాంటి అవస్తే కలిగింది. అయితే ఇంట్లో అందరూ వున్నారు. సాయంత్రం నాలుగవుతోంది అప్పుడు. పెద్దకోడలు కోమలిని పిలిచా. 'అమ్మాయి సూదిలో కాస్త ఈ దారం ఎక్కించి పెట్ట'మని. అంతే! పరుగులాంటి నడకతో చీర సద్దుకుంటూ హడావిడగ వచ్చింది రుసరుసలాడుతూ. 'ప్రొద్దుటి నుంచి సతమతమవుతున్నా, సాయంత్రం మా క్లబ్బులో జరిగే ఈ ఫంక్షన్‌కని. అన్నింటికీ నన్నే పిలుస్తారు మీరు. సారీ నేను వెళ్తున్నా' నంటూ భుజానికి బ్యాగు, చేతిలో గొడుగుతో హైహీల్సుని టకటకలాడిస్తూ వెళ్ళిపోయింది. ఇంతా చేస్తే ఈవిడ వెళ్ళేటప్పటికి క్లబ్ గేట్ తాళం కూడ తీసి వుంచరు. దానికోసం ప్యూనును నాలుగు మాటలంటే, వాడు తిరిగి నాలుగు మాటలు అనే తీస్తాడు తాళం. తీరా చూస్తే అరగంట పైగా వెయిట్ చేస్తేగాని ఎవరూ రారు. ఈ మాత్రం దానికి ఒక్షణం దారం సూదిలో ఎక్కిస్తే ఏంపోయిందట!

రెండవకోడలు రేవతిని పిలిచా ఇలా వచ్చి కాస్త చేసిపెట్టమని. 'ఇదిగోనంది అత్తయ్యా వచ్చేస్తున్నా, ఈనాలుగు పేజీలు చదివి' అని నామాట పూర్తి కాకుండానే నమ్రతగ జవాబు ఇస్తుందేకాని ఎంతకూరాదు. లెండింగ్ లైబ్రరీ నుండి రోజుకో నవల అద్దెకు తెచ్చుకుని, అవి పూర్తి చేయాలని అవస్తపడుతూ, ఎవరేం అడిగినా ఇదుగో అంటుందేకాని ఒక్క అంగుళం కూడ కదలదు. ఇక ఈ నవలారాణి ఉపయోగం లేదని టి.వి. చూస్తున్న కూతురు కృష్ణశ్రీను పిలిచాను 'అమ్మాయి!' అంటూ.

కృష్ణకుమారి అనే అందమైన పేరులోని కుమారిని తుంచి 'శ్రీ'ను అతికించి, మాకంతా తనను కృష్ణశ్రీ అని పిలవాలని ఆర్డరేసింది. నా పిలుపుకు సుడిగాలిలా దూసుకొచ్చింది. 'మమ్మీ! నివిప్పుడు ఆ ఎంబ్రాయిడరీ చేయకపోతే ఏమిటట? మా ప్రాణాలు తీసికుడ్తే ఆ వచ్చే ప్రైజుకై నీకెందుకింత తాపత్రయం. ఆ ప్రైజేదో నేనే ఇస్తాగాని, నన్ను విసిగించకు, డిస్టర్బ్ చేసి' అంటూ వచ్చినంత వేగంగా వెళ్ళిపోయింది. ఆ ఎమ్.టి.వి.లో వచ్చే ర్యాప్, రాక్, ట్యాప్ మ్యూజిక్ వింటూ డాన్స్ చేయటమే దాని పని. (అమధ్య మైకెల్ జాక్సన్ ఇండియా రావడం లేదని తెలిసి, వారం రోజులు తిండి, నిద్ర మాని ఇంట్లో ఎవరో చనిపోయినంతగ విచారించింది) ఏం చేయాలా అని చుట్టూ చూసిన నాకు 10 ఏళ్ళ నామనుమడు హోమ్‌వర్కు చేస్తూ కనిపించాడు. 'ఒరే నానీ! ఇలా వచ్చి ఈ కాస్త సాయం చేసి పెట్టరా నాన్నా' అని అడిగా. 'ఏంటి నానమ్మా అన్నీ నాకే చెబుతావు. నేను చదువుకొంటున్నా చూళ్ళేదా' మళ్ళా ఏం అనుకొన్నాడో గాని, 'పోనీలే నా హోమ్‌వర్కు నీవు చేస్తే, నీ పని నేను చేసిపెడ్తా'నన్నాడు. 'తప్పమ్మా నేను చేస్తే నీకెలా వస్తుంది చెప్పు' అన్నా నచ్చచెప్పే ధోరణిలో. 'అలాగయితే నేను దారం ఎక్కించి ఇస్తే నీకెలా వస్తుంది చెప్పు, తప్పమ్మా' అంటూ నన్ను అనుకరించాడు. వెధవకానా నా మాటలు నాకే అప్పచెబుతావా'? ' పోనీలే బామ్మా నీపని చేసిపెడ్తా మరి నాకు ఐదు రూపాయలు ఇస్తావా చెప్పు'. వీడికి ప్రతి పనికీ 5రూ. ఇవ్వాలి. బాగా నేర్చుకున్నాడు. త్రాగటానికి గ్లాసులో నీళ్ళు తెమ్మన్నా, పోస్ట్‌బాక్స్‌లో ఉత్తరాలు తెమ్మన్నా, రింగ్ అవుతున్న ఫోన్ ఎత్తమన్నా, కాలింగ్ బెల్ కొట్టిందెవరో చూడమన్నా... ఇలా ప్రతీ దానికీ 5రూ. లు ఇస్తుంటే రోజుకు పాతిక రూపాయలు ఊష్ కాకి అంటాయి.

5ఏళ్ళ మనుమరాలు బొమ్మలతో ఆడుకొంటోంది. పోనీ దీన్ని అడిగితే... ఆమాత్రం చేయక పోతుందా అని ఆశపడ్డా. రోజూ దానికి స్నానం చేయించి, అలంకరిస్తున్నా కద, ఆమాత్రం చేయదా అనే నమ్మకంతో అడిగా. 'బుజ్జితల్లీ, కాస్త సూదిలో దారం ఎక్కించి ఇయ్యవే' అని. 'మంచిదానివే బామ్మ. నేను బొమ్మకు డ్రెస్ కుడ్తున్నా కనపళ్ళేదా? నేను బిజీ మరి'. అంది ఆరిందాలా. 'సరే అయితే నా బొమ్మకు డ్రెస్ నీవు కుట్టి పెడ్తావా నీ పని నేను చేస్తా'. దీని లిటిగేషన్ తగలడా, నాకే నేర్పుతుంది. అదే చేతనయితే ఇలా అందరినీ ఎందుకు బ్రతిమాలాడాను?

ఇంతలో పనిమనిషి రత్తి పరుగెడుతిన్నట్టుగ గబగబ వెడుతోంది. 'ఒసే రత్తీ! ఒ సెంకెండ్ ఇలారా' అని పిలిచా 'ఏమిటి పెద్దమ్మగారూ, ఇంత దాకా ఇంట్లో చాకిరీ. ఇప్పుడు మీ సేవ అంటే ఎలాగు? అవతల నాకు టేమ్ అయింది'. 'ఎక్కడికే వెళ్ళేది' అడిగా లాలనగా. 'మా చిరంజీవి సినిమా ఇవాళ ఆఖరు రోజు. దానికెళ్ళాలి'. 'అదేంటే దాన్ని ఎన్నోసార్లు చూశానన్నావు కదా! ఇదెంతపని. ఒక్షణం దారం ఎక్కిస్తే ఏం టైం అవుతుందట. 'ఆ... మంచోరే లెండి పదిమార్లు చూశా. అయితే ఏమిటట? పందసార్లు చూసినా మా 'చిరు' సినిమా విసుగనిపించదు. మొదట్లోనే మంచి పాట, డేన్సు వున్నాయి. ఏం టెప్పులనీ ఆహా!' తన్మయం పొందుతోంది. ఇంతసేపు ఆ చిరంజీవి గురించి చెబితే 'టేము' అవదుగాని, నాకో సెకెండు పని చేసి పెడ్తే 'టెప్పుల డాన్స్' మిస్ అవుతుందట! 'ఒ పది రూపాయలు ఇవ్వండి మీ పని చేసి, ఆ డబ్బుతో టికేట్ కొని, మీ పేరు చెప్పుకొని సినిమా చూస్తా'నంది. బాగుంది వీరందరికీ నేనెక్కడ లంచమిచ్చేది. 'నీవు వెళ్ళు తల్లీ, లేకపోతే మీ 'చిరు' టెప్పులు వేయడేమో' అని దాన్ని సాగనంపాను. ఛీ... ఛీ... ఈ టి.వి.లు, సినిమాలు, వి.సి.ఆర్‌లు, కేబుల్ టి.వి., స్టార్ టి.వి.లు వచ్చి జనాల్ని సోమరిపోతుల్లా చేస్తున్నాయి.

అప్పుడే స్కూటరు దిగి పెదబ్బాయి వస్తున్నాడు లోపలికి. 'పెద్దబాబూ కాస్త ఈ పని చేసిపెట్టవూ' అని అడిగా. ఇందులో తప్పేమి వుంది చెప్పండి. గయ్‌మని లేచాడు 'ఏంటమ్మా! ఇంతసేపూ ఆఫీసులో బాసు చేయించుకున్నాడు చాకిరి. అలసిపోయి ఇంటి కొస్తే నీ సేవ. ఇలా అయితే రెస్ట్ లేక జబ్బు పడాల్సివస్తుంది'. రుస రుసలాడుతూ వెళ్ళాడు లోపలికి. ఎంత పెద్ద మాట లంటున్నాడు. తను వచ్చేటప్పటికి పెళ్ళాం ఇంట్లో లేక క్లబ్ కెళ్ళిందని వుడుకుమోత్తనం. భార్యను అనే ధైర్యం లేక నామీద విరుచుకు పడుతున్నాడు.

'హాయ్ మమ్మీ!' అంటూ టెన్నిస్ ర్యాకెట్ వూపుకొంటూ వచ్చాడు చిన్నోడు. వాడిని బ్రతిమాలాను 'చిన్నబాబూ! ఈ కాస్త దారం ఎక్కించరా' అంటూ. వాడు సీరియస్ అయిపోయాడు. 'మమ్మీ నీకు ఎప్పుడు ఎలా మాట్లాడాలో తెలీదు. ఇవాళ ఫ్రెండ్లి మ్యాచ్‌లో గెలిచి ఎంతో సంతోషంగా ఇంటికొస్తే, కంగ్రాట్స్ చెప్పేది పోయి వెధవపని చెబుతావా' అంటూ అదేదో నేషనల్, ఇంటర్నేషనల్ మ్యాచ్

గెలిచినంత సంబరపడి పోయాడు, లోపలికెళ్తూ 'కనీసం ఒకప్పు కాఫీ అయినా తెస్తావా?' అంటూ అభ్యర్థనో, ఆర్డరో అర్థం కాని విధంగా అడిగాడు, పెళ్ళాన్ని అడగక నన్ను అడగటమేమిటో!

హూ! ఇంతమంది వుండి ఈ చిన్నపని చేయలేకపోయారు. రేపొకవేళ జబ్బేదన్నా చేస్తే వీళ్ళేమిటి చూస్తారు? చూస్తారనుకోవడం నా అమాయకత్వం ఈవినింగ్ వాక్‌కు వెళ్ళటానికి స్టిక్‌తో తయారై వచ్చిన శ్రీవారు, చెంపమీద చెయ్యివేసుకుని వున్న నా తీరు చూసి, కారణం తెలుసుకొని, తను చేస్తానంటూ నా చేతిలోనుండి సూది, దారం అందుకొన్నారు. దగ్గరున్న తన వస్తువులే తనకు కనిపించక, నేను తీసి ఇస్తుంటా. ఈయన నాకు ఏమి సహాయం చేయగలరని అనుకొన్నా. అయినా ఏ పుట్టలో ఏ పాముందో చూద్దాం అనుకొని బాబుకు కాఫీ ఇవ్వటానికని లోనికి వెళ్ళా.

వంటకు అంతా రెడి చేసి, అరగంట తర్వాత గుర్తుకొచ్చి చూద్దును కదా, పాపం ముసలాయన సూదీ, దారంతో ఇంకా కుస్తీ పడుతున్నారు. ఆయనను వాకింగ్‌కు వెళ్లమని చెప్పి, బయటికొచ్చి చూశా, ఎవరైనా కనిపిస్తారేమోనని. రోడ్లో అందరూ ఎవరో తరుముకొస్తున్నట్టు హడావిడిగ వెళ్తున్నారు. ఒకరిద్దరిని పిలిచిని, వారికి నా మాటలేవి వినిపించ లేదు. ఆఖరకు ఎలాగైతేనేమి ఒ అమ్మాయి నా పని చేసిపెట్టింది.

ఇక కుట్టుకోవచ్చని లోనికొస్తే గడియారం 7 గంటలు కొట్టింది. తప్పని సరిగ వంట ఇంట్లోకి వెళ్ళా. లేకపోతే చిన్న పిల్లలు భోజనం చేయకనే పడుకొంటారు. వంట అవకపోతే క్లబ్‌నుండి వచ్చిన కోడలుపిల్ల పెద్ద రాద్ధాంతం చేస్తుంది. నవలారాణి అయిన చిన్న కోడలికి ప్లేట్‌లో అన్నం తీసికెళ్ళి ఇస్తే చదువుకొంటూ తింటుంది. మగపిల్లలు ఎప్పుడో రాత్రి తింటే తింటారు, లేకపోతే బయటనే తినివస్తారు.

పోయిన సంవత్సరం అలా అయింది, ఈ సంవత్సరం అయినా పూర్తి చేద్దామని పట్టుదలగ వుంది. అయినా అదే ప్రాబ్లెం. అప్పుడు అందరూ వుండి సహాయం చేయలేదు. ఇప్పుడు ఎవరూ లేరు ఇంట్లో అంతే తేడా. రిసెల్ఫ్ మాత్రం ఒక్కటే. ఎవరూ అవసరానికి అదుకోరు. ఎక్కడ పెట్టానో. అరె ఈదేమిటి మెళ్ళో! అరె నా మతిమరపు మండా. ఎక్కడో ఇలా పెట్టి తగలెడ్తానని ఈ మధ్య చెయిన్‌కు కళ్ళ అద్దాలు కట్టి మెడలో వేసుకొన్నా. నయం ఇప్పుడైనా కనిపించింది. ఈ సంవత్సరం ఈ టి.వి. కవర్ తప్పక పూర్తి చేసి ప్రైజ్ కొట్టే దాకా వదలను. నా పట్టుదల అంటే ఏంటనుకొన్నారో!

సారస్వత సమూహం

– వేమూరి వెంకటరామనాధం, Piscataway, NJ

మే 31, 1998న జరిగిన యీ సమావేశం సుప్రభ వ్రాసిన పద్యాలతో ప్రారంభమయింది. 'తెలుగు వారి దేశము', 'సంక్రాంతి క్రొత్త అల్లుడు', 'శంకరుడు' అన్న ఖండికలు చదివారు. శ్రీ కలశపూడి శ్రీనివాస రావు పానుగంటివారి సుప్రసిద్ధ 'సాక్షి' గ్రంధంలోని ఒక ఉపన్యాసం కొంత కొంతగా మార్చి 'తెలుగు మాట్లాడలేడుట' అన్న వ్యంగ్యవ్యాసం చదివారు. శ్రీ మస్తాన్ రెడ్డి కవిని వనమాలితో పోల్చి ఒక గేయం వినిపించారు. శ్రీచోడవరపు ప్రసాద్ కాకరకాయ – కీకరకాయ, పేటెంటులు మొదలయిన ప్రస్తుత విషయాలను కథారూపంలో చిత్రించారు. శ్రీవేమూరి వేంకటరామనాధం 'పక్షిభాష'అన్న ఆటవెలది – తేటగీతి పద్యాల ఖండికను పక్షుల చర్యలకు తాత్పర్యంనినదిస్తూ చదివారు. శ్రీబుఱ్ఱా నాగేంద్రుడు 'అమెరికా భారతంలో ప్రవాస పద్యం' అన్న చక్కని వ్యంగ కల్పనను వినిపించారు. శ్రీజనని కృష్ణ 'నేటి భారతంలో రామాయణం' అన్న శీర్షిక క్రింద ఆశువుగా రాముడు, సీత జీవిత చరిత్రను ఈనాటి సంసార, సాంఘిక పరిస్థితులకు సమానాంతరంగా విపులీకరించారు.

ఆనాటి అతిథి శ్రీఆకెళ్ళ వేంకట సూర్యనారాయణగారు 'చంద్రగ్రహణము' అన్న కథను ప్రభావవంతంగా చదివారు. వీరు తెలుగు సినిమా లెన్నింటికో సంభాషణలు వ్రాసిన ప్రతిభావంతులు. కథలు, నవలలు కూడ వ్రాసినారు.

మఱొక ప్రత్యేక అతిథి శ్రీఇంద్రగంటి శ్రీకాంత శర్మగారు. వీరు పండితవర్యులైన శ్రీహనుమచ్ఛాస్త్రిగారి పుత్రుడు. వారి ఉపన్యాస కౌశలము, సారస్వత పాండితో పల్కిన పల్కులు చెప్పనే చెప్పినాయి. శ్రీకృష్ణ దేవరాయలు 'ఆముక్తమాల్యద'లోని అతుల్యతను నిరూపిస్తూ, సభికుల ప్రశ్న లెన్నింటికో సమాధానాలు ఇచ్చారు.

ఎప్పటివలెనే ఈ సభకూడ జిజ్ఞాసతో కూడిన సారస్వత అభిమానుల వాక్ చాతుర్యంతో ఇంపుగా ఉంది. దానికి తులతూగే రుచులుగల విందు శ్రీఅప్పాజోస్యుల సత్యనారాయణగారు, వారి సతీమణి శ్రీలక్ష్మి ఇచ్చారు. సభ్యులు చిన్న చిన్న గుంపులుగా సారస్వత విశేషాలను ఎన్నింటినో ముచ్చటించుకున్నారు– ముఖ్యంగా రచనలలో తొలి అంగలు వేస్తున్నవారు.

వైజ్ఞానిక దేశ అభ్యుదయం

అంతులేని మానవ జిజ్ఞాస
శోధనతో చేకొంది విజ్ఞానపు ఉచ్చదశ
ఛాందసం, మూఢత్వం విడిచేసి సోదరా!
వైజ్ఞానిక వెలుగు బాట సాగుము మునుముందురా!
విలువైనది శాస్త్ర సాంకేతిక సంపద
మరువరాదు విజ్ఞానము వారసత్వ సంపద.
శాస్త్రాల్ని వాడాలి అందరి అభ్యుదయం కోసం
ఆలోచనతో నియంత్రించు కాలుష్యపు భూతం
ఈనాడు ప్రగతికి దేశభక్తి ఊతం
ఉద్రేకపు తీవ్రవాదమొసగునోయి క్లేశం.
రాజ్యాంగం ఒనగూర్చిన వైజ్ఞానికి దృక్పథాలు
భరత జాతి ప్రగతి కొరకు పయనించే క్రాంతి రథాలు
నవ జీవిత యుగ భావనల జన విజ్ఞాన వేదికలు
సతత హరిత భవిత కొరకు నర్తించే భారతి సిరిమువ్వలు.
విద్య వలన ఒనగూడే విలువైన ప్రయోజనం
ప్రజల మేలు కొలుపుటకది అత్యుత్తమ సాధనం.

– డా।। కాసర్ల రంగారావు, పాల్వంచ, ఇండియా



TELUGU JYOTHI QUESTIONNAIRE

Telugu Fine Arts Society (TFAS) magazineTelugu Jyothi has been serving Telugu community since 1984. The monthly magazine has improved over the years with computerized script and more local articles. The efforts of Dr. Kidambi Raghunath and his team are well apppreciated. However, several well-wishers suggested that some changes are needed in the magazine. So we are sending this questionnaire to understand your perspective. Please complete and return this survey immediately to: **Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054, Fax 973-334-9086.** We request you to return it **ASAP**. We will analyze the responses as they are received.

Mechanics

1. I read:
Member: __ read ; __ skim thro'; __ don't read.
Husband/wife: __ read ;__ skim thro'; __ don't read.
Son/daughter (age:____): __ read; __ skim thro';__ don't read.
Others: __ read __ skim through; __ don't read.
(Specify: ___ family; ____visitor; ____ neighbor

2. Frequency you like: __ monthly; __ once in two months; __ once in three months.

3. Is the current size (40 pages) adequate?:
__ yes; __ no -- I suggest ___ pages per issue.

4. Would you like if TJ is available on internet eliminating mailing of the hard copy? __ yes; __ no.

Contents

5. Mark the features as 3 (most interested), 2 (some interest), 1 (least interested):
__ Stories from local members related to our lives and culture in US.
__ Short sketch.
__ Reprinted award winning and other stories from Andhra Jyothi
__ Essays on Telugu poets, writers.
__ Essays in general (e.g. Merapulu).
__ Telugu poetry.
__ Telugu geyam.
__ Maamata.
__ From the President.
__ Matrimonial.
__ News about members' achievements.
__ News about children's achievements.
__ Community news.
__ Youth forum (e.g. A Step in the Right Direction).
__ News about Telugu celebrities.
__ Hyderabad lekha.
__ News about Telugu cultural events in AP.
__ Poems in English.
__ Essays in English (e.g. Food for Thought).
__ Other (specify) _____
__ Other (specify) _____

6. Overall balance of the contents?
__ well-balanced, don't change;
__ need changes;
Comment:_____
_____

Getup

7. __ Like more photos (additional costs).

8. __ Like pictures for stories (need artists).

9. Overall looks: __ Excellent; __ Good;
__ Need improvement;
Comment: _____.
_____
_____

Other comments (add pages if necessary):

_____

_____

_____

Name & Address: (Optional)_____

_____

_____

With Best Compliments from THOGA VISWAM

VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE 90's

**BUSINESS * EXECUTIVE
PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION
BENEFIT
INVESTMENT
COLLEGE FUNDING
PRE-RETIREMENT
ESTATE
PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
☎ (732) 396- 4860
fax- (732) 396-9569

1129 BROAD ST.
SHREWSBURY, NJ 07702
☎ (732) 460-1335
fax- (732) 460-9779

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.** We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

INSURANCE PRODUCTS

* Life Insurance
* Insured Savings Plan
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Visitor's Medical Insurance

RETIREMENT PLANS

* IRA and Keogh Plans
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan
* Funding Options:
  Securities and CDs

INVESTMENT PRODUCTS

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

ANNUITIES

* Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (15)

తెలుగు సాహిత్యంలో ఈ శతాబ్దపు జంటకవులు

–డా. కల్లూరి శ్యామల, New Delhi

తెలుగు సాహిత్యానికే పరిమితమైన ఒక విశిష్టమైన సాహితీ ప్రక్రియ జంటకవిత్వం ఇద్దరు కవులు కలిసి కావ్యసృష్టి చెయ్యడం, ఎవరు ఏ పాదాలు వ్రాశారో విడదీసి చెప్పుకోలేనంత అద్భుతంగా పాలు నీళ్ళలాగా రెండు వ్యక్తిత్వాల కవితా స్రవంతులు కలిసిపోవడం ఒక అపురూపమైన కవిత్వ ప్రక్రియ. పద్నాలుగో శతాబ్దంలో బుద్ధభూపాలుని పుత్రులు కాచవిభుడు, విట్ఠల రాజు రంగనాథ రామాయణము ఉత్తరకాండని కలిసి వచించడం జంటకవిత్వానికి మొట్ట మొదటి దాఖలా. పదిహేనవ శతాబ్దంలో నంది మల్లయ, ఘంటసింగయ ప్రబోధ చంద్రోదయము, వరహా పురాణం రచించారు. వీరి మైత్రిని శ్లాఘిస్తూ తుళువ నరసరాయలు 'మీరిరువురు ఎప్పుడు శరీర ప్రాణముల క్రియ చరింతురు, మిగులన్ కూరిమి కృతి ప్రతి పద్యము చారు ఫణితి చెప్పగలరు చాటువుగాగన్,' అని ప్రశంసిస్తాడు. దీనివలన కొన్ని ముఖ్య విషయములు అవగతమౌతాయి. జంటకవిత్వ వికాసంలో అవధాన ప్రక్రియ, ఆశు కవిత్వం రెండు ముఖ్య అంశాలుగా పరిణతించాయి. ఇద్దరు కవులు జీవికా జీవులై సన్నిహితమైన అనుబంధము కలిగివుండి ఒకే రకమైన పంథాలో ఆలోచించి ఒకే శైలిలో భావ కల్పన చెయ్యటం జంటకవిత్వం యొక్క విశేష లక్షణం. ఇది ఈనాడు ప్రచారంలో లేదు అంటే సులభంగానే అర్థం చేసుకో గలము. ఒక కవి గొప్పతనాన్ని మరొక కవి గుర్తించ లేనికాలంలో ఇలాంటి అపూర్వ మైత్రి అసాధ్యం అని చెప్పుకోవచ్చును కదా!

అయితే పూర్వం ఈ అనుబంధం ఎల్లా ఏర్పడేది, ఒకే శైలిలో తేడా తెలియకుండా కవిత్వం రాయడం ఎల్లా సంభవిస్తుంది అనే ప్రశ్నకి కొన్ని సమాధానాలు స్ఫురిస్తాయి. ఒకే గురువు దగ్గఱ విద్యాభ్యాసం మొదటగా చెప్పుకో దగిన కారణం. అపుడు విద్యాభ్యాస కాలంలో అంటే పిన్న వయసులో ఏర్పడే స్నేహం, సత్సంబంధం బహుకాలం నిలిచి జంటకవులని తీర్చి దిద్దటానికి అవకాశం కల్పిస్తాయి. ఇది కాక ఒకే కుటుంబంలో కాని, ఒకే వంశంలో గాని జన్మించటం, అన్నదమ్ములు, దగ్గఱ బంధువులో, దాయాదులో అవటం వలన కూడ ఈ మైత్రి ఏర్పడవచ్చును.

ఈ శతాబ్దపు జంటకవుల గురించి తెలుసుకునే ముందు ఒక విషయాన్ని గమనించ వలసి వుంది. ఈ ప్రక్రియ ఈ శతాబ్దంలో మొదటిలో విస్తృత ప్రచారంలో వుంది గాని తర్వాత భాగంలో లేదు. కాటూరి–పింగళి తర్వాత చెప్పుకో దగిన జంటకవులు లేరు. జంట కవిత్వంతోపాటు అవధాన విద్య, ఆశుకవిత్వం కూడ అడుగంటి పోతున్నాయి. ఇరవై ఒకటవ శతాబ్దంలో ఈ ప్రక్రియలుండే సంభావన లేదు. ఈ రోజుల్లో ఎక్కడైనా అవధానాలు జరిగినా అవధానుల పాండిత్యంతో సరితూగ గల పృచ్ఛకులు లేని లోపం కనిపిస్తూనే వుంటుంది. మనకి ఈ ప్రక్రియ వుంది సుమా అని చెప్పుకోవడానికి అక్కడక్కడ జరుగుతున్నాయి గాని ఈ నాటి అవధానాలలో గత కాలపు పస, ధాటి లేవు.

జంట కవిత్వం స్వరూపం ఏమిటి? ఈ నిర్దేశం జరిగే ముందు ఒక స్పష్టమైన అవగాహన అత్యవసరం. దీనికి కావల్సిన నైపుణ్యం మామూలుగా ఒక కవికుండవలసిన ప్రతిభ నైపుణ్యం కంటే చాలా భిన్నమైనది. తన పంథాలో, తన దృక్పథంలో కవిత్వ మల్లడ మొక్కటే కాక, తనతోపాటు కవిత్వం కవిత్వం చెప్పేవారి పంథానీ, శైలినీ ఆకళింపు చేసుకుని ఆ అవగాహనతో తన కవిత్వాన్ని తీర్చి దిద్దుకుంటూ వుండాలి. అంటే ఇందులో పాల్గొనే కవులిద్దరూ తమకి తామొక కట్టుబాటునీ, సంకెళ్ళనీ విధించు కుంటున్నారన్న మాటే! అపుడు ఒకరి కవిత్వంలో మరొకరి కవిత్వం ఇమిడి పోతుంది. తనతో పాటు కవిత్వం చెప్పే కవి అడుగు మార్చినా, ఆలోచన మార్చినా, పంథా మార్చినా తదనుగుణంగా, అంతే వేగంతో తన కవిత్వాన్ని సంధానం చెయ్యగలగాలి. ఇద్దరు కవులు జంటగా కవిత్వం చెప్పినప్పుడు ఇద్దరు కూడ రెండవ వారి కవితని ఒక శృంఖలంలా తమని తాము కట్టుబాటు చేసుకుంటారు. యధేచ్ఛగా ఇద్దరి కవిత్వం సాగితే అది జంటగా ప్రవహించదు సరికదా కప్పల తక్కెడలా తయ్యారయి హాస్యాస్పదంగా తయారవుతుంది. అందుకే ఇద్దరు కవుల మైత్రి, భావైక్యం, శైలీ సంధానం అత్యవసరం జంటకవిత్వ రచనకి.

ఈ శతాబ్దం జంటకవులలో మొదట చెప్పుకోవల్సిన కవులు తిరుపతి వేంకట కవులు. వారు తమ స్నేహాన్ని ఈ విధంగా వర్ణిస్తారు.

నీరక్షీరములట్టు లెల్లపుడు నీ నేస్తంబు గైకొంటి మ
క్రూరంబైన మనంబుతో నిదియ మాకుం దెచ్చె కీర్త్యాదికం
బేరే మ్మైత్రిని గూర్చి చెప్పుకొనుచో దృష్టాంత మౌగాక పెం
పారం తిర్పతి వేంకటేశ్వరుల సఖ్యం బెల్ల కాలంబునన్

అల్లాగే వేంకట పార్వతీశ కవులు తమ మైత్రిని వర్ణిస్తూ

ఫల రసంబు పంచదారం
గలిసి రసాయనము గాక గైకొని రుచులం
దెలియవలె కాక తెలిసియు
తెలియని తర్కముల వానిదేర్చగనేలా?

మైత్రీ ఫలమైన కవిత్వాన్ని అనుభవించాలే కాని దానిగురించి తర్క విచారం చెయ్యటం అసమంజసమని వీరి భావన. 'అతనికి నేనే లోకము. నా కతడే దైవము. మా ఇద్దరిదీ ఒకటే ప్రాణము... మాకెంత దగ్గఱ సంబంధమనగా అతడు నా కనులలో కన్నుల ద్దుకొని చూడగలడు. నా చెవులలో చెవులుంచుకుని వినగలడు. నా ఘ్రాణము న ఘ్రాణము చేర్చుకొని యాఘ్రాణింప గలడు. నా నోటిలో నోరు పెట్టుకొని తిన గలడు. మేనిలో మేని కలుపుకొని సుఖింపగలడు.' ఈ మైత్రి ఎంతటి గాఢమైనదంటే ఇది పలికినవారు వీరిద్దరులో ఒకరా, అయితే ఎవరు, లేదా ఇద్దరూనా మనకి తెలియదు. కొప్పరపు సోదరులు తమ మైత్రిని వివరిస్తూ,

ఒక్కయెడకే చనుచు, ఒక్కనరునే కనుచు
నొక్కపని చేయుచు, మఱొక్క మతిలేకే
యొక్క పదవింగనుచు నొక్కటనే సాపడుచు
నొక్కటనే పండుచు.....

జీవికా జీవులై మసలిన బంధాన్ని వర్ణిస్తారు. ఇక పింగళి–కాటూరి కవులు తమ జంట కవితా దృష్టిని ఈ రకంగా వర్ణిస్తారు.

భావమొక్కడుగాగ భావనయొక్కడై
రస భావపరిణతి యొసగచేసి
సరసార్ద మొకడుగా శబ్దమింకకొకడయి
శబ్దార్థ ససామరస్యము ఘటియించి
సూత్రమొక్కడు గాక చిత్రణ మొక్కడై
ప్రాణవ త్ప్రాతముల్ పాదుకొల్పి
దెరయెత్తు డొకడుగా దెరదించు డొక్కడై
రంగ నిర్వహణమ్ము రక్తినిల్పి
సుందరీనంద దీవితానందమట్లు
పరమమగు కొటికెక్కిన బంధుభావ
మిత్రభావమ్ము లిమ్మెయి మేళగించి
సృష్టి చేసితి మీ కావ్య శిల్పమూర్తి

అని చెప్పుకొన్నారు. సుందరీనందుల జీవితానందంలాగ వారి మైత్రి భావం కలిసిపోయిందని చెప్పుకొన్నారు.

అయితే ఒకేసారి కవిత్వం చెప్పకపోయినా, ఇద్దరిలో ఎవరు రాసినా, ఇద్దరూ రాసినట్టుగా చెలామణి అవుతుందని లోకవిదితమే! ఒకరు మరణించి నా రెండవవారు జంట పేరు క్రిందే రాస్తూ వుండే వారని కూడ చెపుతారు. ఒక ఆస్వాసము ఒకరు రాస్తే రెండవది మరొకరు మళ్ళీ మూడవ ఆశ్వాసము మొదటి కవిరాస్తారనే వేంకట పార్వతీశ కవులు ఒకచోట చెప్పినారు. చెరిసగం రాసి కావ్యం నిర్మించిన కవులున్నారు. అత్యధిక భాగాన్ని ఒకరు రాసి, రెండవవారు అతి కొంచెము రాసిన ఆ జంట కావ్యంగానే చెలామణి అవుతుంది. పదమూడు, పదునాలుగు శతాబ్దాలలో వికసించిన రీతిలోనే ఈ శతాబ్దంలో కూడ జంట కవిత్వం వికసించింది. ఈ శతాబ్దం పలువురు జంటకవులు రాజాస్థానాలని దర్శించి తమ కవిత్వాన్ని, పాండిత్య ప్రకర్షని ప్రచారం చేసుకుంటూ వుండేవారు. వేంకట పార్వతీశ కవులు, తిరుపతి వేంకటకవులు కొప్పరపు సోదర కవులు కొందరు ప్రముఖ జంటకవులు. తర్వాత తర్వాత విశ్వనాథవారు కొడాలి ఆంజనేయులుగారితో కలిసి జంట కవిత్వం చెప్పారు. రాయలసీమలో దుర్భాక రాజశేఖర శతావధాని, గడియారం వేంకటశేష శాస్త్రి జంటకవులుగా ప్రసిద్ధి కెక్కారు. దివాకర్ల వేంకటావధాని గారు పాటిబండ మాధవ శర్మగారు కొంతకాలం జంట కవిత్వం చెప్పారు. ప్రబంధ శైలిలో కావ్యరచన ఆశుకవిత్వం, అవధాన ప్రక్రియ, ఖండ కావ్య రచన అనే నాలుగు అంశాలలోను ఇరవై శతాబ్దంలో జంట కవిత్వం వికసించింది. ప్రబంధ కవిత్వం, ఆశుకవిత్వం ఈనాడు అడుగంటాయి. అవధాన ప్రక్రియ అక్కడక్కడ కనిపిస్తుంది. ఖండకావ్య రచన కూడ జంట కవిత్వంగా పింగళి కాటూరి తర్వాత వెలసిన దాఖలాలు లేవు. పింగళి కాటూరి కవులు ఖండకావ్యం తప్పితే అవధానాలు, ఆశు కవిత్వాలు చెప్పినట్టు గూడ దాఖలాలు లేవు.

చారిత్రకంగా చూస్తే దేవులపల్లి సోదరకవులని ఈ శతాబ్దపు మొట్ట మొదటి జంటకవులుగా చెప్పుకోవచ్చును. దేవులపల్లి సుబ్బరాయ శాస్త్రిగారు (1855–1909), దేవులపల్లి తమ్మన శాస్త్రిగారు (1856–1912) అనే వీరిద్దరూ గోదావరి జిల్లాకి చెందినవారు. బహుకాలం పిఠాపురం సంస్థానంలో ఆస్థానకవులు రాజభక్తి మెండుగా వుండేది. వీరిలో ముఖ్యంగా సుబ్బరాయ శాస్త్రిగారిలో, మహేంద్ర విజయము, మల్లరాస్తవము, రామ పంచాశత్తు మున్నగు కృతులు సుబ్బరాయ శాస్త్రిగారు రాస్తే యతిరాజ విజయము, సకలేశ్వర శతకము, రావు వంశ ముక్తావళి, నయనోల్లాసము తమ్మన శాస్త్రిగారు రచించారు. అవధానాలు చేసేటపుడు మాత్రం జంట కవిత్వం సృష్టించేవారు.

తర్వాత పేరెన్నిక గన్న కవులు తిరుపతి వేంకట కవులు. దివాకర్ల తిరుపతి శాస్త్రి (1872–1920), చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి (1870–1950) వీరు జంటకవులుగా చెప్పిన కవిత్వము. చెళ్ళపిళ్లవారు గురువులై తీర్చి దిద్దిన శిష్యగణము వివిధ రాజాస్థానములలో నిర్వహించిన అవధానాలు ఒక మరపురాని మైలు రాళ్ళగా తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. చెళ్ళపిళ్ళవారిని ఆరోజుల్లో కవి కులగురువుగా వ్యవహరించుకునేవారు. శిష్యులంటే వీరికి అపారమైన వాత్సల్యం వుండేది. విశ్వనాథ, కృష్ణశాస్త్రి నుంచి పింగళి కాటూరి కవులదాకా వీరి ప్రభావంలోకి రాని తెలుగు కవులు ఆరోజుల్లో లేరు. ప్రతి ఇంటా వీరు వెలిగించిన సాహిత్య దీపాలు వెలిగేవి. శతాధికమైన కావ్యాలు రాశారు. గురువుల్ని మించిన శిష్యుల్ని తీర్చి దిద్దారు. ఆధునికాంధ్ర కవిత్వానికి ఈ రకంగా వీరు యుగ కర్తలు. దివాకర్ల తిరుపతి శాస్త్రిగారు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎండగడియ అనే గ్రామంలో జన్మించారు 1872లో. చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారు తూర్పు గోదావరి జిల్లాలోని కడియం గ్రామంలో 1870లో జన్మించారు. తిరుపతి శాస్త్రిగారు జన్మించింది పండిత వంశంలో. తండ్రిగారే సంస్కృతంలో వీరికి మొదటి గురువులు. తర్వాత శ్రీబూర్ల సుబ్బారాయుడు, గరిమెళ్ళ లింగయ్య శాస్త్రి, పమ్మి పేరి శాస్త్రి అనే వివిధ పండితుల వద్ద విద్యాభ్యాసం చేసి చర్ల బ్రహ్మయ్య శాస్త్రిగారి వద్దకు శిష్యులై వచ్చి చేరారు. అప్పటికే చెళ్ళపిళ్ళ వారు బ్రహ్మయ్య శాస్త్రిగారి శిష్యులు. బ్రహ్మయ్య శాస్త్రి వద్దకు రాకముందు వేంకట శాస్త్రిగారు కానుకుర్తి భుజంగరావు గారి దగ్గర, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి దగ్గర, మధునాపంతుల సూరయ్యగారి వద్ద కొద్ది కొద్దిగా విద్యనభ్యసించారు. వీరిద్దరూ వ్యాకరణ శాస్త్రాధ్యయనంతో మొదలు పెట్టి ఒకే గురువు దగ్గర శిష్యులుగా చేరింది మొదలు ఆమ రణంతం ఒకరికై నొకరు జీవించి, స్నేహం ప్రాణమై, కవిత్వం జీవితమై బ్రతికారు. తిరుపతి శాస్త్రిగారు ఆంధ్ర చంధస్సు నేర్చుకొన్నది చెళ్ళపిళ్ళవారి వద్దనే. సాహిత్య వ్యాసంగం మొదలు పెట్టిన మొదటి రోజుల్లో సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కావ్యాలు ఎక్కువ. వీటిలో దేవీభాగవతము, శ్రీనివాస విలాసము, రసికానందము, బుద్ధచరిత్రము, శుకరంభా సంవాదము చెప్పుకో దగినవి. తరువాత స్వతంత్రంగా జంటగా తెలుగు కావ్యాలు వెలువరించారు. వీటిలో ముఖ్యమైనవి శ్రవణానందము, పాణిగృహీత, లక్షణా పరిణయము, ఏలామహత్యము, చిడాలోపాఖ్యానము. ఇవికాక పాండవోద్యోగ విజయము, ప్రభావతీ ప్రద్యుమ్నము అను పద్య నాటకాలు రచించారు. అయితే ప్రభావతీ ప్రద్యుమ్నము తిరుపతి శాస్త్రిగారు మరణించిన తర్వాత వేంకట శాస్త్రి గారు పూర్తి చేసినారు కనుక దీనిని జంట కావ్యము అని చెప్పటానికి వీలు లేదు. వీరిరువురూ కలిసి వెంకటగిరి, గద్వాల, విజయనగరం, నరసాపురం, మొగల్తుఱ్ఱు, పాలకొల్లు, కాకినాడ, పిఠాపురం మొదలైన ఎన్నో సంస్థానాలని దర్శించి అవధానాలు నిర్వహించి, ఆశుకవిత్వాలు చెప్పి తెలుగు కవితా వైభవాన్ని చాటి చెప్పారు. మీసాలు పెంచి మమ్మల్ని ఎవరైన ఒడిస్తే ఈ మీసాలు తీసేస్తామని సవాలు చేసేవారని చెపుతారు. కొప్పరపు కవులతో వీరి వాగ్వివాదం గుంటూరు సీమ అనే కావ్యంగా వెలువడింది. వెంకట రామకృష్ణ కవులతో, శ్రీపాదవారితో అనేక వాగ్వివాదాలు, స్పర్ధలు వాటినాధారంగా ఖండకావ్యాలు వెలువడ్డాయి. 1920లో తిరుపతి శాస్త్రిగారు మరణించిన తర్వాత దాదాపు మూడు దశాబ్దాలుగా జీవించినారు. అనేక సన్మానాలందుకున్నారు. 1950లో వేంకట శాస్త్రిగారు దివంగతులైనారు. చివరి ముప్పై సంవత్సరాలు వారొక్కరే శివలీలలు, గోదేవి, పతివ్రత, శివభక్తిలాంటి పద్య కృతులు రచించినారు.

తర్వాత పేరు సంపాదించుకున్న జంట కవులు వేంకట పార్వతీశ కవులని చెప్పుకునే బాలాంత్రపు వెంకట్రావు (1880–1972) ఒలేటి పార్వతీశం (1872–1855) గార్లు

గానమాతనిది చొక్కచైన శ్రుతినాది
సరసమోహన కలస్వనము మాది
రాగమాతనిది తీరం బైన కళ నాది
శాంతసుందర విలాసము మాది
స్వరమాతనిది విభాసురమైన లయనాది
సురుచిరామోద విస్ఫురణ మాది

అని వీరిద్దరి గళ నిక్షిప్త కవితావిర్భావాన్ని వర్ణించుకున్నారు. వీరి జంట కావ్యాలలో మోదట చెప్పుకోదగ్గది ఏకాంతసేవ

విరి దండ మెడలో వేయుటయేకాని
కనులార నీమూర్తిని కాంచినది లేదు

భక్తుడు తనను తానొక ప్రణయినిగా ప్రేయసిగా భావించుకొని భగవంతుడి ప్రేమైక మూర్తిని వివిధ రస శృంగార భక్తి రూపాలలో దర్శించి వర్ణించుకున్న కావ్యం ఏకాంతసేవ. మొదట్లో రాసిన కొన్ని నాటకాలు తప్ప రచనా వ్యాసంగం జంటగానే నడిచింది. ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల వారు వీరి పుస్తకాలనెన్నిటినో వెలుగులోకి తీసుకొచ్చినారు. నవలలు పద్యకావ్యాలు ఎన్నో రచించినారు. 1955లో ఒలేటివారు 1972లో బాలాంత్రపు వారు దివంగతులైనారు. వేంకట రామకృష్ణ కవులుగా పేరొందిన ఒలేటి వేంకట రామశాస్త్రి (1883–1939) వేదుల రామకృష్ణ శాస్త్రి (1889–1918) మేనత్త, మేనమామ పిల్లలు. రామకృష్ణ శాస్త్రిగారు మేనమామ వద్ద వుండి విద్యాభ్యాసం చేశారు. విడిగా స్వతంత్ర కావ్యాల నిద్దరూ రాసినారు. జంటగా రాసిన కావ్యాలు దాదాపు ముప్పైదాకా వున్నాయి. ఇందిరాదేవి, శకుంతల అనే రెండు నవలలు రాసినారు. తిరుపతి వేంకట కవులతో కొంత వాగ్వాదం జరిగాయి. వేదులవారు చిన్న వయస్సులోనే 29వ ఏటనే మరణించటంతో వీరి

జంట కవిత్వం పరిసమాప్తమయింది. వీరికి తెలుగులో అత్యద్భుత శతావాధానులని పేరుండేదట.

ఆకుండి రామమూర్తి శాస్త్రి నిశ్శంకుల కృష్ణమూర్తి అనే రామకృష్ణ కవులు పోలవరం గ్రామానికి చెందినవారు. ఉప్పులూరి రామజోగన్న గారి వద్ద శిష్యరికం చేసి మిత్రులై జంటకవులైనారు. విడిగా ఆకొండివారు స్వప్నానసూయ కావ్యము కృష్ణమూర్తిగారు కీచకవధ నాటకం రచించారు. కలిసి జంటగా రాసిన కావ్యము దేవీభాగవత మొక్కటే చెప్పుకోదగినది.

కొప్పరపు సోదరకవులు తర్వాత చెప్పుకోదగిన కవులు. కొప్పరపు వేంకట సుబ్బరాయకవి (1885–1932) కొప్పరపు వెంకటరమణ కవి (1887–1942) వీరి అసలు పేర్లు. ఆరువేల నియోగులు. గుంటూరు జిల్లాలోని కొప్పరపు గ్రామ వాస్తవ్యులు. వీరికి గురువు బ్రహ్మశ్రీ రామడుగు రామశాస్త్రిగారు. కృష్ణ కరుణా ప్రభావం, దైవ సంకల్పం పద్య కావ్యం రచించారు. అయితే ఇవి ఇపుడు దొరకటం లేదు. అవధాన పద్యాలు కొన్ని సమకాలీకులు రాసినవి లభ్యమవుతున్నాయి.

దుర్భాక రాజశేఖ శతావధాని (1888–1957) గడియారం వేంకటశేష శాస్త్రి (1894–1980) అనే రాజశేఖర వేంకట శేష కవులు రాయలసీమకి చెందిన జంటకవులు. వీరి అవధానములన్నీ అవధాన సారమనే పేర వెలువరించ బడ్డాయి. తక్కినవన్నీ ఇరువురూ విడి విడిగా రాసినవే. దుర్భాక రాశేఖర శాస్త్రిగారు రాణాప్రతాప సింహ చరిత్ర, వీరమతీ చరిత్ర, చండ నృపాల చరిత్ర, సీతా కల్యాణము, పద్మావతీ విజయము రచించారు. అల్లాగే గడియారంవారు చత్రపతి శివాజి, విశ్వనాథనాయకుడు, గోవర్ధన సప్తశతి తదాది కావ్యాలు రచించారు. వీరికి పేరు తెచ్చిన కావ్యం శివభారతం. జంటగా అవధానాలు చేసినపుడు ఎన్నో సత్కారలు బిరుదులు అందుకున్నారు.

శేషాద్రి రమణకవులు దూపాటి శేషాచార్యులు (1890–1930) దూపాటి రమణాచార్యులు (1893–1901) జయంతి రామయ్యగారనే విద్వన్మణి కలక్టరుగానుండి వీరికి వుద్యోగములనిచ్చి ఆదరించారు. వివిధ పరగణాలలో శాసనములు, కైఫీయతులు, తాళపత్ర గ్రంథములు సేకరణ వీరి వుద్యోగం. కలిసి తిరిగిన చోటల్లా జంటకవిత్వం చెప్పి తాళ పత్ర గ్రంథాలను సేకరించి కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు నింపినారు. వీరి అవధానములు కూడ ఈనాడు లభించడం దుర్లభం. కలిసి రాసినది కొంచెమైనా ప్రచురించినది జంటకవులుగానే అని చెపుతారు.

చివరగా చెప్పుకోదగిన కవులు పింగళి లక్ష్మీకాంతం (1894–1971) కాటూరి వేంకటేశ్వరరావు గారు (1895–1962) వీరిద్దరూ చెళ్ళపిళ్ళ వారి శిష్యులు. తొలకరి, సౌందరనందం, కలిసి వ్రాసిన కావ్యాలు. పింగళివారు బందరు నోబెల్ కళాశాలలో, ఆంధ్ర, మద్రాసు, వేంకటేశ్వర విద్యాలయాలలో అధ్యాపకులుగాను అంతకుముందు ఆలిండియా రేడియోలో అడ్వైజరుగాను పనిచేసినారు. గౌతమ వ్యాసములు, మధుర పండితరాజము, ఆంధ్ర వాఙ్మయ చరిత్ర, సాహిత్య శిల్ప సమీక్ష, గౌతమ నిఘంటువు పింగళివారి రచనలు. పౌలస్త్య హృదయం, గుడిగంటలు, ప్రతిజ్ఞా యౌగంధరాయణము, స్వప్నవాసవదత్త కాటూరివారు రచించినారు. సౌందరనందం బుద్ధ భగవానుని చరిత్ర మీద ఆధారపడింది. సిద్ధార్థుని తమ్ముడైన నందుడు అతని భార్య సుందరి ఈ కావ్యానికి నాయికా నాయకులు. భార్యను అపరిమితంగా ప్రేమించే నందుడు బుద్ధ భగవానుని ప్రేరణతో బౌద్ధ భిక్షువు అవుతాడు. అతని భార్య భర్తకోసం పరితపించి 'శాక్య కులమున మెట్టిన సతులకెల్ల పతి వియోగమే నోముల ఫలమో, దేవ' అని బుద్ధున్ని ప్రశ్నిస్తుంది. చివరికి ఒంటరిగా బ్రతుకు నీడ్వలేక తానుకూడ భిక్షుణిగా మారిపోతుంది. పింగళి వారు కాటూరి వారు కూడ విడివిడిగామంచి కవులు. ముఖ్యంగా కాటూరివారి పౌలస్త్య హృదయం చదవదగ్గ కావ్యం. రాముడు దండెత్తి వస్తున్నాడని సముద్రానికి వారధి కట్టాడని సముద్రుడు ఖంగారుగా చెప్పడానికి వస్తే పౌలస్త్యుడు సంతోషంతో వుప్పొంగి పోతాడుట. 'రాముణ్ణి నా దగ్గరికి రప్పించుకోడానికి సీతమ్మ తల్లినే అపహరించక తప్పలేదు' అని వాపోతాడు. రావణబ్రహ్మ నాయకుడైన కావ్యం ఇది. చక్కని పద్యాలు. సుతి మెత్తని భావాలు అందరూ చదవ వలసిన కావ్యం.

పింగళి–కాటూరి కవుల తర్వాత తెలుగులో జంట కవులు లేరనే చెప్పాలి. ఒక్క లోపం కనిపిస్తుంది. జంట కవిత్వం అంతా అవధానంగానూ, ఆశుకవిత్వంగాను వెలువడడంతో చాలామట్టుకు మరుగున పడిపోయింది, సమకాలీకులు సమకూర్చి గ్రంథాలుగా ప్రచురించిన సందర్భాలలో తప్పితే కొన్ని కావ్యాలు ఇపుడు దొరకవు కూడ. ఇరవై ఒకటవ శతాబ్దంలో ఈ ప్రక్రియ వుండటానికి ఆస్కారం లేదు.

('ఆంధ్ర సాహిత్యంలో జంటకవులు' అని శ్రీజంద్యాల సుమన్‌గారు రాసిన పరిశోధన గ్రంథం ఈ వ్యాస రచనకెంతో ఉపయోగపడింది. రచయిత ఎంతోశ్రమపడి ఎన్నో పద్యాలను సేకరించారు. వీరికి రచయిత్రిగా నా కృతజ్ఞతలు పత్రికా ముఖంగా తెలుపుకోవడం నా బాధ్యత – కల్లూరి శ్యామల)

By Appointment Only *Weekends & Evenings Available*

Livingston Pediatrics

R.V. Yerramilli, M.D., F.A.A.P.

Limited to Infants, Children & Adolescents

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732) 246-7171

77 Brunswick Wood Dr.
East Brunswick, NJ 08816
(732) 238-6644

HEART & HAND FOR THE HANDICAPPED

An Association For The Benefit of Handicapped (Differently Able) Children
(Visit our Web Page at http://home.sprynet.com/sprynet/tripleh)

Invites You To Its

ANNUAL DINNER

On Saturday November 14, 1998 at 4:30 PM

Come Join Us For

Dinner & An Exciting Evening of *Popular Film Music*

by

Jesudas & Party

At the superbly built (brand new)

Hindu Temple Auditorium

Flushing, New York

Donations: $100 per person (includes reception, concert & dinner),
$25 per person (includes reception & concert)

For Tickets & Sponsor Information, please call
Alex Abraham (516) 364-7660, Sekhar Gajulapalli (516) 877-1460,
Radha & S. Giridharan (718) 209-0246, Ganga Mukkavilli (212) 684-2727,
Kshama & Gnan Sinha (516) 437-1299, Mysore Nagaraja (201) 666-8464,
Padma Reichwald (212) 535-6977, Dama Venkaiah (718) 762-7173,
B.R. Ramaprasad (908) 647-3056

Save the Date!!

శ్రీ కృష్ణాష్టమి

చల్లా సత్యవతి, Matawan, NJ

``చేత వెన్నముద్ద చెంగల్వపూదండ
బంగారు మొలతాడు పట్టుదట్టి
సందిట తావేదులు, సరిమువ్వగజ్జెలు
చిన్నికృష్ణ నిన్ను చేరికొలుతు''

అంటూ వచ్చీరాని మాటలతో ముద్దు ముద్దుగా పద్యంచెప్పే చిన్నారులను చూసి మురిసిపోనివారుండరు. ఆ బాలలలో చిన్ని కృష్ణున్ని చూసి ఆనందిస్తారు.

ఆ మోహనకృష్ణుడు శ్రావణ బహుళ అష్టమి శుక్రవారం రోహిణీ నక్షత్రంలో జన్మించాడుట. ఆ శ్రీకృష్ణాష్టమి నాడు గృహిణులు బాలకృష్ణుణ్ణి ఆహ్వానిస్తూ తమ ముంగిట బుజ్జి బుజ్జి కృష్ణపాదాలను ముగ్గులుగా తీర్చిదిద్దుతారు. దేవాలయాలలో విశేషంగా కృష్ణ పూజలు, భజనకార్యక్రమాలు, నృత్యప్రదర్శనములవంటివి నిర్వహిస్తారు. నందకిశోరునికి యిష్టమైన వెన్న, పాలు, చిట్టిగారెలు, తీపిలడ్లు భక్తిగా నివేదనచేసి ఆరగిస్తారు. అందుకే కృష్ణాష్టమి అంటే అంత యి ష్టం. చిన్ని బిడ్డలకు బాలకృష్ణుని వేషాలు వేసి ఆరోజంతా కృష్ణనామస్మరణతోనే గడుపుతారు.

సంగీతసాహిత్యాలు, నాట్యం, శిల్పచిత్రకళలవంటి లలితకళలలో మురళీకృష్ణుని దివ్యగాథలకు ప్రముఖస్థానమున్నది. ఆయా కళాప్రదర్శనలు ఎన్నిసార్లు చూసి, విని ఆనందించినా ఆవి నిత్యనూతనములుగానే మనలను అలరిస్తాయి.

మన భారతభూమిలో శ్రీకృష్ణుని పరవశంతో ఎందఱెందఱో మహాభక్తులు, కవిగాయకులు కీర్తించి ధన్యులయ్యారు. శాశ్వతకీర్తిని పొందారు.

అన్నమయ్య దేవకీసుతుణ్ణి యశోదాదేవి ముంగిట్లో ముత్యంగా పల్లవిలో వర్ణించి చరణాలలో అతణ్ణి నవరత్నములతో పోల్చి గానంచేశారు. ''ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు, దిద్దరాని మహిమల దేవకీసుతుడు'' అంటూ బాలునివలె తిరగే పద్మనాభుణ్ణి సుమనోహరంగా కీర్తించారు.

తేనెకన్న తీయనైన పద్యాలు వ్రాసే మన పోతనగారి పద్యం –

''నల్లనివాడు, పద్మనయనంబులవాడు కృపారసము పై
జల్లెడివాడు మౌళి పరిసర్పిత పింఛమువాడు నవ్వు రా
జిల్లెడు వాడు చెల్వలమానధనంబు తెచ్చె నో
మల్లియలార, మీ పొదలమాటున లేడుగదమ్మ చెప్పరే.'

నల్లని మేను, పద్మాలవంటి కన్నులుగల్గి, నెమలి పింఛాన్ని ధరించినవాడు, కృపారసాన్ని జల్లెడువాడు, ఎప్పుడు నవ్వురాజిల్లే మోము గలవాడు, మాకు ప్రియుడైన కృష్ణుడు మీ పొదలమాటున దాగియున్నాడేమో చెప్పరే అంటూ తెలుగువారికి అత్యంత ప్రియమైనదీ, తీయదనాన్నితెలిపే ఈ పద్యం మధురభక్తిని తెలుపుతుంది.

సంతతం కృష్ణనామామృతాన్ని పానంచేసే లీలాశుకులవారిశ్రీకృష్ణ కర్ణామృతోలోని బాలముకుందుని వర్ణన విందాము.

''కరారవిందేన పదారవిందం
ముఖారవిందేన నివేశయంతం
వటస్యపత్రస్యపుటే శయనం
బాలం ముకుందం మనసాస్మరామి.''

తన కరకమలంతోనే పాదకమలాన్ని ముఖకమలంలో ధరించిన వటపత్రశాయి ముగ్ధమోహనరూపాన్ని మన కళ్ళెదుటనే రంగులచిత్రంగా చూపగల్గిన మహాభక్తులు వీరు.

శ్రీ నారాయణతీర్థులవారు బాలగోపాలుని మధురగాథలు శ్రీ కృష్ణలీలాతరంగిణి కావ్యంలో మృదుమధురంగా రచించారు.వీరి తరంగాలు భావ, రాగ,తాళములతో నిండియుండుటవలన గానమునకు, నాట్యమునకు కూడ ఎంతో శోభనిస్తాయి.

''బాలగోపాల బాల పాహి, పాహి
నీలమేఘశరీర నిత్యానందం దేహి
పృత్యస్తపాదారవింద
విశ్వసుందర ముకుంద....
సత్యఖండబోధనంద సద్గుణసాంద్రా
ప్రత్యస్తమితభేదఖండ పాలితానంద సునంద
నిత్యనారాయణతీర్థ నిర్మలానంద గోవింద...''

ఈ తరంగాన్ని ఎందరో నర్తకులు, నర్తకీమణులు ఎన్నో సుందరమైన విన్యాసములతో ప్రదర్శిస్తూనే వున్నారు. ఆ గానమాధుర్యానికి నాట్యశోభలకు తన్మయులం అవుతూనే ఉంటాము.

శ్రీకృష్ణభగవానుని దివ్యలీలలను పరవశంతో తాము అనుభవించడమేగాక, ప్రపంచమునకంతకు ఆనందాన్ని పంచియిచ్చిన మహనీయులే వీరు. ఈ పర్వదినాన వేణుగోపాలునితో పాటుగా వారిని కూడ మనసారా తలచుకుందాం.★

నవ్వండి! నవ్వించండి!

నవ్వండి! నవ్వండి! నవ్వీ నవ్వించండి!
ఫెడి ఫెడిమని నవ్వండి! ఫెళ్ళు ఫెళ్ళుమని నవ్వండి!
సకిలించీ పళ్ళికిలించీ ఒళ్ళదరించీ కళ్ళెగిరించీ
నవ్వండి! నవ్వండి! నవ్వీ నవ్వించండి!
ఇది నవ్వులబండి, జోకులబండి, పూవులకుండి.

బొండుమల్లెలై నవ్వండి! గుండెజబ్బులన రావండి!
హేపీ హేపీ నవ్వెతే బీపీ షుగరూ నయమండి!

నవ్వే గమ్మత్తు మరమ్మత్తు మీ మనసు కసరత్తు
నవ్వే టానిక్కు మజా కిక్కు బతుకంతా లక్కు.
నవ్వండి!

భగ్నప్రేమికులా! ఇదిగో బంతిపువ్వు
భార్యాబాధితులా! చేమంతి నవ్వు
అల్లరి భర్తను బంధించే సిరిమల్లెపువ్వు
ఆనందానికి విరబూసే మందారనవ్వు.
నవ్వండి!

–దూపి ధర్మారావు
Srikakulam, AP

ధర్మం – అధర్మం

– బేతనపల్లి బోస్, Fairlawn, NJ

రీటా అమెరికా వచ్చి ఐదురోజులు గడిచిపోయాయి. శామ్యూల్ కు సెలవు కూడ అయిపోయింది. ఆరోజు మంగళవారం. ఉదయం 6గంటలకు తయారయిన శామ్ "రీటా, నేను రావటానికి చాలా రాత్రి కావచ్చు. ధైర్యంగా ఉండు. నేను వ్రాసియిచ్చిన ప్రోగ్రామ్స్ టి.వి.లో చూసుకో. కొంచెంసేపు చదువుకో. మధ్యహ్నం 3 గంటలకు ఫోను చేస్తావు కదూ?" మళ్ళీ ధైర్యంచెప్పి రీటాను ఒంటరిగా వదిలి వెళ్ళిపోతూ కాసేపు పడుకోమని చెపుతూ లైటు తీసేసాడు.

అపార్టుమెంటులో చీకటిగా ఉంది. చీకటి అంటే రీటాకు భయం. చీకట్లో దెయ్యాలు తిరుగుతుంటాయి అంటారు. దేవుడంటే భయంలేని వాళ్ళు ఎక్కువమందే ఉంటారేమో! కాని, దయ్యం అంటే భయంలేని వాళ్ళు తక్కువమంది ఉంటారు. మరుక్షణం కళ్ళు గట్టిగా మూసుకొంది. స్ప్రింగులా గెంతి లైటువేసింది. కర్టెను పూర్తిగా తీసింది. అద్దాలగోడ నుండి వెలుగు రావడం వల్ల అపార్టుమెంటు లేత వెలుగుతో నిండిపోయింది.

వెలుగువల్ల భయంతగ్గింది. గ్లాస్ వాల్‌గుండా బయటి ప్రకృతిని, పరిగెత్తుతున్న కార్లను, వడివడిగా నడుస్తున్న మనుష్యుల్ని పరిసరాలను చూస్తూ గడిపింది కొంతసేపు. ఇప్పుడు బాధ మొదలయింది–ఒంటరితనపు బాధ. శామ్యూల్ ఇంట్లోవున్న ఐదురోజుల్లో ఏమీ అనిపించలేదు. ఇంతలోనే ఎంత వంటరితనం! జీవితంలో ఇంత ఒంటరిగా ఎప్పుడు లేదు. ఒంటరితనానికి తోడు నిశ్శబ్దం బాధను రెండింతలు చేస్తుంది. టి.వి. ఆన్ చేసింది. అర్థంకాక కట్టేసింది. రేడియో పెట్టింది. అర్థం కాకపోయినా శబ్దం బాగుంది. వెలుగు కాస్త ఎక్కువయి భయం తగ్గింది.

కాలకృత్యాలు తీర్చుకొని, కాఫీ చేసుకొని కూర్చుంది. కాసేపు ఆలోచన చేసిన తరువాత కిచెన్ క్లీన్ చేసి, గ్రోసరీ అంతా సర్దింది. ప్రతి అంగుళం కదిలించి చూస్తూ ఏది ఎక్కడుందో తెల్సుకొంది. ఇల్లు నీట్‌గా సర్ది తృప్తిగా చూసుకొంది. కావాల్సిన సామాన్ల పట్టిక వ్రాసుకుంది.

పనితో కొంత టైమ్ బాగానే గడిచిపోయింది. పని అయిపోగానే ఒంటరితనపు బాధ తిరిగి మనసులోకి ప్రవేశించింది. మాట్లాడటానికి మనిషి లేకపోవడం శిక్షలాగానే ఉంది. కాస్త భయం కూడ అవుతుంది. టైమ్ ఎంతకూ కదులుతున్నట్లు లేదు. క్షణం గడవడం భారంగా ఉన్నట్లు ఉంది. అద్దాల గోడ దగ్గరే నిలబడి బయటి ప్రపంచంలోకి చూస్తూవుండిపోయింది చాలాసేపు. లంచ్‌టైమ్ అయిపోతున్నా తినటానికి మనసులేక ఏమీ తినలేదు.

బయట ఎండ ఎర్రగా ఉంది. చలి అంటే నమ్మబుద్ధి కావడం లేదు. ఈ ఐదురోజుల్లో ఒకసారి చర్చికి తీసుకెళ్ళాడు. అదేరోజు చకచకా అన్నీ చూపించి ఇంటికి తీసుకొచ్చాడు. చలి తనను బాధించినట్లు అనిపించలేదు. శామ్యూల్ బలవంతం మీద హెవీగా డ్రెస్ చేసుకొంది. అంతే. కాసేపు బయట తిరిగితే బావుణ్ను అన్నకోర్కె జనించింది రీటా మనసులో. టైమ్ చూసుకొంది. మధ్యాహ్నం 2 గంటలు కావస్తూంది. శామ్యూల్‌కి 3 గంటలకు ఫోను చెయ్యాలి. నంబరు తీసుకొంది. గ్రోసరీ లిస్ట్, డబ్బులు తీసుకొని తాళంవేసి బయటకు నడిచింది.

వీధిలోకి వచ్చిన రెండు మూడు నిమిషాలు గడవకముందే శరీరంలో ఏది మార్పు వస్తున్నట్లు గ్రహించింది. శరీరం చల్లగా అయిపోతున్నట్లు, సూదులతో గ్రుచ్చుతున్నట్లుగా ఫీలయింది. ఒళ్ళు ఒణకడం మొదలయింది. పళ్ళు టకటక కొట్టుకొంటున్నాయి. అప్పటికే వీధిలో సగం దూరం నడచిన రీటా పరుగుతో వెనుదిరిగి బిల్డింగ్‌లోకి వచ్చింది. ఎండయితే ఎర్రగా ఉంది. మరి ఇంత చలిగా ఎందుకువుందో? అదొక వింతే అనిపించింది రీటాకు. ఎముకలు కొరికే చలి అంటే ఇదే గాబోలు! ఎక్కడో చదివిన వాక్యం ఇప్పుడు అనుభవం అయ్యింది. అనుభవానికి మించిన పాఠం లేదంటారు.

ప్రపంచానికి ఇండియా తూర్పున ఉంది. తూర్పున ఉదయించిన సూర్యుడు–పడమరలో ఉన్న అమెరికా వచ్చేటప్పటికి పవర్ తగ్గిపోయి డల్‌గా అయిపోయాడా? ఎండ తీక్షణంగా వుంది....వేడి లేదు. భలే, సూర్యుడు ఇండియాలో హీరో అయితే అమెరికాలో జీరో అయిపోయాడు. ఇండియాలో వీచని గాలిదేవుడు తన బలమంతా అమెరికాలోనే కేంద్రీకరించాడా అనుకుంటూ ఇంట్లోకి వెళ్ళింది.

శరీరం కదలడంతో కాస్త వేడి పుట్టింది. హెవీగా డ్రెస్ చేసుకోవడం వల్ల ఈసారి బయట నడుస్తున్న రీటాను చలి అంతగా బాధించలేదు. దిక్కులు చూస్తూ వీధులన్నీ గుర్తుపెట్టుకుంటూ నాలుగు వీధులు దాటిన తరువాత అక్కడవున్న టెలిఫోన్ బూత్‌కి చేరుకొంది. శామ్యూల్ ఎలా ఫోన్ చెయ్యాలో ఒకసారి చూపించాడు. అదంతా గుర్తు చేసుకొంది. రిసీవర్ పక్కనపెట్టింది. ఒకచేతిలో నంబరు వ్రాసివున్న అడ్రసుబుక్ పట్టుకొని, రెండవచేతితో కాయిన్ వేసి శామ్యూల్ చెప్పినట్లుగా డయల్ చేసింది. నంబర్స్ నొక్కిన తరువాత రిసీవరు చెవిదగ్గర పెట్టుకొంది. ఎందుచేతనో కనెక్షను రాలేదు. మళ్ళీ ట్రై చేసింది. రాలేదు. ఏమిచెయ్యాలో తోచలేదు.

"మే ఐ హెల్ప్ యూ"? అన్న గొంతు అతి దగ్గరలో వినిపించడంతో గబాల్న వెనక్కి తిరిగింది. క్షణంపాటు భయంవేసింది. అలాగే నిలబడి అతన్నే చూస్తూంది. నవ్వుతూ నోట్లో సిగరెట్టుతో నిలబడ్డ వ్యక్తిని చూసినట్లుగానే ఉందిగాని గుర్తురాలేదు.

"భయపడకండి. నాపేరు రాబర్టు. ఎయిర్‌పోర్టు–పికప్–ఇంటిదగ్గర డ్రాప్" అంటూ నాటకీయంగా పరిచయం చేసుకొన్నాడు. అప్పుడు గుర్తొచ్చింది అతను ఎవరైందీ.

రీటాను చూస్తూ "ఫోన్ చెయ్యాలి అంతేగదా–సింపుల్. రిసీవరు చెవిదగ్గర పెట్టుకొని డయల్‌టోన్ వినిపిస్తుందా లేదా చూడాలి. డయల్‌టోన్ వినిపించకపోతే అది డెడ్‌ఫోన్ అనుకోవాలి. ఈ ఫోన్‌కి డయల్‌టోన్ వస్తూందిగదా, ఇప్పుడు డబ్బులు వెయ్యండి స్లాట్లో" అన్నాడు. "ఇప్పుడు మీరు పది నంబర్లు ప్రెస్ చెయ్యాలి. ప్రెస్ చేసిన ప్రతిసారీ బీప్ శబ్దం విన్పించాలి" రాబర్టు చెప్పినట్లే ప్రతి నంబరు బీప్ శబ్దం వస్తూ, ఒక్క నంబరు మీద మాత్రం రాలేదు. అంటే, మీకు కనెక్షను రానట్లే. ఇప్పుడు ఈ లీవరు నొక్కండి అంటూ కాయిన్ రిటర్న్ చూపించాడు. లీవరు నొక్కగానే ఒక్కవేలు మాత్రం పట్టేటట్లు వున్న ఆ పాకెట్‌లోనుండి డబ్బులు తీసుకుంది.

మరో నాలుగు బ్లాకులు నడిస్తే ఫోనువుంది అంటూ దారితీశాడు. దారిలో అతను సెక్యూరిటీ ఆఫీసరుగా పనిచేస్తున్నట్లు చెప్పాడు. నైట్‌డ్యూటీ కావడంవల్ల పగలు ఇంటిదగ్గరే ఉంటాడు. పోలీస్ డిపార్టుమెంటు తరువాత సెక్యూరిటీ డిపార్టుమెంటు చాలా స్ట్రాంగ్ అన్నాడు. పెండ్లి కాలేదు. రీటా వాళ్ళ బిల్డింగుకు వ్యతిరేకంగా రోడ్డు అవతలివైపు బిల్డింగులో ఉంటాడు.

పరిసరాలను గమనిస్తూ మెల్లగా నడుస్తూ టెలిఫోన్ బూత్ చేరుకున్నారు. రాబర్టు చెప్పినట్లుగానే ఈసారి అన్ని నంబర్సు మీద బీప్ శబ్దం రావడం–చివరిలో థాంక్యూ అన్న గొంతు విన్పించడం–అవతలివైపు రింగ్ అవడం స్టార్ట్ అయింది. మీరు

మాట్లాడుకోండి అంటూ ప్రైవసీని భంగపరచకూడదన్నట్లు దూరంగా వెళ్ళి నిలబడ్డాడు.

కళ్ళతోనే థాంక్యూ అన్నట్లు చూసి ఫోను చెవి దగ్గర పెట్టుకొని 'హలో' అంది. శామ్ మాట్లాడుతుంటే రీటా వింటూవుంది. ఒంటరిగా వదిలి వెళ్ళడం ఎంత బాధగావుందో చెప్పలేనంటూ మాట్లాడాడు."అమెరికాలో ఒంటరితనం ఎక్కువ. ఇక్కడ ఉండాలని వచ్చినవాళ్ళు ఈ ఒంటరితనపు బాధ అనుభవించక తప్పదు. ధైర్యంగా ఉండు. కాలక్షేపానికి ఏదో ఒకటి కల్పించుకోకపోతే బుర్ర పిచ్చెక్కిపోతుంది. జాగ్రత్త. సీయూ ఎట్ హోమ్" అంటూ ఫోన్ పెట్టేశాడు.

రీటాకు ఎంతో ఆనందంగా ఉంది. తెలుగులో మాట్లాడే మనిషి దొరికాడు. రెండు, ఎలా ఫోను చెయ్యాలో బాగా తెలిసిపోయింది. ఇంకోసారి థాంక్యూ అన్నట్లు చూసింది రాబర్టువైపు. ఫరవాలేదులే అన్నట్లు చూస్తూ " నెక్ష్ఏమిటి" అన్నాడు. "కొంచెం గ్రోసరీస్ కొనాలి" అంది రీటా.

"ఇంకో మూడు బ్లాకులు నడిస్తే షాప్‌రైట్ ఉంది" అంటూ దారితీశాడు.

షాప్‌రైట్ ఎంట్రన్స్ దగ్గర చాలా షాపింగ్ కార్టు ఉన్నాయి. రీటాను చూస్తూ "ఇక్కడ మనం రెండు పాయింట్సు గుర్తు పెట్టుకోవాలి. షాపింగు బండివి వీల్సు ఫ్రీగా తిరుగుతున్నాయో లేదో చూసుకోవాలి" అంటూ ఒక బండిని తీసుకున్నాడు టెస్టు చేయడానికి.

"వీల్సు ఫ్రీగా తిరక్కపోతే గానుగ ఎద్దులాగా ఎంతత్రోసినా అక్కడే గిరికీలు కొడుతుంది తప్ప ముందుకుపోనని మొరాయిస్తుంది ఈబండిలాగే" అంటూ టెస్టుచేస్తున్న బండిని రీటాకు యిచ్చి తొయ్యమన్నాడు. రీటా బండిని తోసింది గాని ముందుకు వెళ్ళేదానికి బదులు సైడుకు వెళ్ళడం జరిగింది. దానిని వదిలిపెట్టి ఇంకో బండి తీసుకొని చెక్‌చేసి సంతోషం వ్యక్తం చేసింది.

"రెండవ పాయింటు లోపల చెబుతాను పద" అంటూ లోపలకు తీసుకొని వెళ్ళాడు. లోపలకు వచ్చిన తరువాత రీటా అలానే నిలబడిపోయింది చుట్టూచూస్తూ. ఎంతో పెద్దదిగా ఉన్న షాపు అది. రోడ్లమీద ఎంతో పలుచగా కనీకన్పించనట్లుండే మనుష్యులు ఒకసారిగా పెద్దగ్రూపులా లోపల వున్నారు. అందులో చాలామంది నల్లవాళ్ళు. అక్కడక్కడ తెల్లవాళ్ళు వున్నారు. రాబర్టు వైపు చూస్తూ "నల్లవాళ్ళంతా ఒకలాగే ఉన్నారు చూడటానికి. తెల్లవాళ్ళు కూడా అంతే." అంది సందేహంగా.

రాబర్టు నవ్వుతూ "నల్లవారిని(తెల్లవారిని) జూడ, అంత నొక్కటిగ నుండు
తేరిపార చూడ తేడాలు తెలియు
మందియందునైన, ప్రతిమనిషి వేరయా
విశ్వదాభిరామ వినుర వేమ."

అంటూ పద్యం చదివి, నవ్వు ఆపకుండానే "గుంపులో ఎన్ని గేదెలు వున్నా గేదెల్ని కాచే కుర్రాడు మాత్రం ఎవరి గేదె ఏదో ఖచ్చితంగా చెప్పగలడు. ప్రాక్టీసు, పరిశీలన, అంతే" అన్నాడు.

రీటా మనుష్యుల్ని, షాపులో సామాన్లని పరిశీలిస్తూ ఉండిపోయింది. రాబర్టు మెల్లగా "ఏమి కొనాలి? లిస్ట్ ఉందా?" అన్నాడు.

రీటా ఇచ్చిన లిస్ట్ చూస్తూ "మనకు కావాల్సిన సామాన్లు షాపింగ్ కార్ట్ మీద వున్న ఇండెక్సులో ఎక్కడవున్నయో వెతకాలి. అవి కన్పించగానే ఆ ఐటమ్‌కి ఎదురుగా వున్న నంబరు, మన పట్టికలో మన ఐటమ్ ముందు నోట్ చేసుకోవాలి" అని చెపుతూ రీటాకు కావాల్సిన నాలుగు వస్తువులు ఇండెక్స్‌లో చూసి నంబర్లు నోట్‌చేశాడు. "ఈ నంబర్లు ఐల్ నంబర్లు. అంటే మన నాలుగు వస్తువుల గుటించి ఈ నాలుగు ఐల్స్ తిరిగితే సరిపోతుందన్నమాట. మిగత 24 ఐల్స్ తిరక్కుండా మనకు టైమ్ సేవ్ అవుతుంది. ఇండెక్స్‌లేని పుస్తకంలో మనకు కావాల్సిన ఆర్టికల్‌ని గుటించి పేజి తరువాత పేజి తిప్పితే గాని తెలియనట్లు, ఇండెక్సు లేని షాపింగు బండికూడా మనల్ని ప్రతి ఐల్‌కు తిప్పుతుంది. ఇదే రెండవ పాయింటు." అన్నాడు.

"వీల్సు ఫ్రీగాలేని బండిని తోయడం వల్ల చేతులకు నొప్పి, ఇండెక్సు లేని బండి వల్ల కాళ్ళకు నొప్పి. అంతేగా!" అంది సంతోషంగా.

"అమ్మయ్య! నీకు పాయింట్సు తెలిసినందుకు నాకు ఎంతో సంతోషం" అంటూ గలగలా నవ్వాడు రాబర్టు. ఇంగ్లీషు పేర్లు త్వరగా నేర్చుకోవాలి అని చెపుతూ బొమ్మలతో ఉన్న సేల్ పేపర్లు షాపింగు కార్టులో వేశాడు.

షాపింగు ముగించుకొని ఇంటిముఖం పట్టారు. దారిలో "ఎండ ఇంత తీవ్రంగావుంది. చలిమాత్రం దంచేస్తూంది" ఏమిటీవింత అన్నట్లు చూసింది.

"భూగోళానికి నార్త్‌పోల్, సౌత్‌పోల్ ఉంటాయని చదివాము. పోల్స్ దగ్గర అతి శీతలంగా ఉంటుందని చదివాము కదా. మనం, అమెరికావాసులం నార్త్‌పోల్‌కి కాస్త దగ్గరగా ఉన్నాం. అంతే. ఈ చలిగాలి అంతా మన పొరుగున, నార్త్‌పోల్‌కి మరింత దగ్గరగావున్న కెనడానుండి దిగుమతి అవుతున్నదే. ఎండ ఎంత తీవ్రంగా ఉన్నా విండ్‌చిల్ ఫాక్టరు వల్లే ఆరోజు చలి మనల్ని బాధిస్తుందా లేదా అన్నది తెలిసిపోతుంది" అన్నాడు.

కొద్ది నిముషాలముందే తను ఒంటిమీద స్వెట్టరుతో బయటికి వచ్చి చలిగాలికి ఒణికిపోయిన సంగతి జ్ఞాపకం వచ్చింది రీటాకు. బిల్డింగు ముందు వీడ్కోలు చెప్పి వెళ్ళిపోయాడు రాబర్టు. తెలుగులో మాట్లాడే మనిషి దొరికినందుకు, కంపెనీ ఇచ్చినందుకు, చాలా విషయాలు తెలుసుకొన్నందుకు రీటాకు సంతోషం కలిగింది. స్నేహశీలి, హాస్యప్రియుడు, గొప్ప టీచరు, మంచివాడు అనుకొంది రాబర్టు గురించి.

శామ్ రాత్రి 10 గంటలకు ఇంటికి వచ్చాడు. అప్పటివరకూ ఆత్రంగా ఎదురుచూస్తున్న రీటా మనసు కుదుటపడింది.


భోజనం చేస్తున్నపుడు ఆరోజు అనుభవాలు ఒకటిఒకటిగా– తను అనుభవించిన ఒంటరితనం, భయం, ఆందోళన గుటించి, బయటకు వెళ్ళిన తనకు రాబర్టు కన్పించడం, అతను చేసిన సహాయం, అన్నింటిని గురించి హుషారుగా చెప్పింది.

అంతావిన్న శామ్ ముభావంగా "ఏ పని అయినా నాలుగుసార్లు చేస్తే అదేవస్తుంది. మనంతట మనం చేసుకోవటానికి ట్రై చేయాలి. దాంట్లో ఉన్న తృప్తి, ఆనందం ఇతరుల సహాయంతో చేస్తే ఏముంటుంది" అన్నాడు అదోలా.

"నాలుగుసార్లు చేస్తే అదే వస్తుందిలే, అదే అలవాటయి పోతుందిలే" అని వినడం ఇది రెండవసారి రీటాకు. ఇతరుల నుండి ఎందుకు సహాయం తీసుకోకూడదో, గంభీరంగా వున్న శామ్‌ని చూసి రీటా అడగలేకపోయింది. శామ్ చెప్పలేదు కూడా.

"రాత్రికి స్నో అంటున్నారు. రేపు ఎలావుంటుందో పరిస్థితి. ప్రార్థన చేసుకుని పడుకుందాం రా!" అంటూ లైట్ తీసేశాడు.....ఇంకావుంది.






WORLD CLASS TRAVEL

A FULL SERVICE TRAVEL AGENCY

IATA ARC CLIA



DOMESTIC & INTERNATIONAL AIR TICKETS

AMTRAK TICKETS & VACATIONS

HOTEL & CAR RESERVATIONS

VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE

DREAM CRUISES TO FIT EVERY BUDGET


VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES

SPECIAL GROUP RATES



GOLF VACATIONS

SKI PACKAGES



INCREDIBLE SPRING BREAK PACKAGES

FOR YOUR CONVENIENCE WE ARE OPEN

MONDAY THROUGH FRIDAY
9AM – 6PM

THURSDAY 9AM-- 8PM
SATURDAY 10AM – 5PM

1329 PRINCE RODGERS AVENUE
(ACROSS BRIDGEWATER COMMONS)
BRIDGEWATER
NEW JERSEY 08807

PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

0198/1298

Vinayaka Chavithi : The episode of Samanthaka Mani

- Sai Sivanand Tunuguntla, Parlin NJ

Ganesh Chaturdhi (Vinayaka Chavithi) this year falls on August 25th, 1998. On this day, we would be worshipping the god according to the procedures laid down in Hindu scriptures. This includes consecration of the idol, making the decorations with flowers and leaves, reading hymns, offering "kudumulu" (the Lord's favorite food) to the god and placing text books/study material in the idol's presence. There is one thing that is not supposed to be done on that day. According to the Hindu mythology, a person who would sight the moon on that day would have to face false accusations in future. Fortunately, there is also a "vaccine" for this curse which is to listen to the episode of Samanthaka Mani on the day. Therefore, the head of family would read this story to the members and that completes the pooja. The story and the context are described here for the benefit of readers who can read it out to their families on the day of the festival.


One day after Lord Vinayaka became the head of Lord Shiva's army (called Gana) and assumed the name "Ganapathi", he was feasting on the delicacies made by his mother Goddess Parvathi. He ate so much that his tummy grew in size. When his parents arrived, he wanted to show his respect to them by doing a "sashtanga namaskaram" (a form of showing respect by lying down with face, feet and chest touching the floor). He tried hard but could not keep his hands and feet touching the ground same time. This seemed amusing for Chandra (The Moon God) who resides on the matted locks of Lord Shiva who started laughing. This annoyed Goddess Parvathi who cursed the Moon god that who ever would see the moon in future on the day of Ganesh Chaturdhi would have to face false accusations and dire circumstances. As a result of this curse, people on earth faced many problems and sighting the moon was considered as a terrible deed on the day of Ganesh Chaturdhi.

Subsequently, in Dwapara yuga (the era of Lord Krishna), there lived a king called Satrajith, who worshipped Surya, the Sun God. One day Surya was impressed by the devotion and granted him a jewel called Samanthaka Mani. The speciality of this jewel was that it would shower loads of gold coins every morning after the sunrise. Hence, the king became famous and the fame of the jewel spread all over the world. When Lord Krishna heard about the jewel, he felt that it would be safe in his possession. So he requested Satrajith to hand over the jewel to him and he would maintain the custody of the jewel. Satrajith refused to part with the jewel and eventually the whole incident was forgotten and Lord Krishna still maintained friendly relations with the King Satrajith. On the day of Ganesh Chathurdhi, Rukmini (consort of Lord Krishna) offered milk to Lord Krishna in a glass. Accidentally, he noticed the reflection of moon in the milk. For a moment, he thought about the curse of Goddess Parvathi and wondered what fate might befall on him. Few months passed by. One day, Prasena, the brother of King Satrajith wanted to wear the jewel and go for hunting. The king agreed after a long persuasion. Prasena faced a lion in the forest which was attracted to the jewel thinking that it was a piece of meat. The lion killed him and grabbed the jewel and started walking towards its den. On the way, it faced a bear named Jambavan (the legendary bear who helped Lord Rama in the battle against Ravana). The bear and the lion fought vigorously and finally the lion was killed. Jambavan grabbed the jewel and went to his cave. He gifted the jewel to his young daughter Jambavati.

Here, the King Satrajith was worried about the absense of his brother Prasena and missing of the jewel, Samanthaka Mani. Suddenly it struck to him that Krishna was interested in the jewel and concluded that Krishna was responsible for the absence of his brother and the jewel. He made accusations against Lord Krishna who felt hurt but then realized that was the result of his sighting the moon on the day of Ganesh Chathurdhi. He was determined to clear the blame and he set out with his family on a mission to find Samanthaka Mani. During the search, he found the body of Prasena who was killed by the lion. Lord Krishna followed the paw marks near his body to find the carcass of lion at some distance. He found the footprints of a bear at that site and followed them further to reach a cave. He stepped out of the chariot and asked his family to wait outside the cave. He ventured inside the cave and saw Jambavathi (daughter of Jambavan) who was wearing the jewel. He grabbed the jewel from her and started running towards the cave entrance. Jambavathi started crying. Jambavan came to her rescue and when he saw Krishna with the jewel, he fumed with anger and made a might roar. He pounced on Lord Krishna and eventually they fought vigorously throwing boulders at each other and eventually ended

up fighting with bare hands. Jambavan could not hold beyond 21 days and started losing strength. He finally gave up and with folded hands, he prayed, "Who are you? You seem to be a divine personality.". Lord Krishna revealed his true form and replied, "O mighty bear! I am the avatar of Lord Vishnu. You know me from Threta Yuga as Rama. After the battle with Ravana, I offered you a boon. In excitement, you had asked for a combat with me. I had said that I would grant it to you in my next incarnation. So, I fulfilled my promise. " Jambavan remembered the incident and worshipped Lord Krishna. He let Krishna have the jewel. He requested Lord Krishna to marry his daughter Jambavathi. Lord Krishna came out of the cave with Jambavathi and left to Dwaraka with his family. He handed over the jewel to Satrajith who felt ashamed of accusing Lord Krishna. He requested for a pardon. He presented the jewel back to Lord Krishna and requested him to marry his daughter Satyabhama. Lord Krishna accepted the request and married Jambavathi and Satyabhama. People were happy but realized the devastating effect of Goddess Parvathi's curse as it could even effect a super human being like Lord Krishna. Lord Krishna allayed their fears and granted, "People who listen the episode of Samanthaka Mani on the day of Ganesh Chaturdhi would not be affected by the curse even if they accidentally sight the moon. " Thus, through the generations, families listen to the story of Samantaka Mani on the day of the festival.

Hindu mythology is full of such tales, miracles, inter links and fantasies. If one questions the logic and authenticity behind them, there is no answer. These tales attempt to inculcate morals and code of conduct through its main characters that we treat as gods. These beliefs were passed on to us through so many generations which had intellectuals who could have questioned the authenticity of the Hindu mythology but instead referred it to emphasize the exemplary qualities needed for human existence in the society.



TFAS ACCOUNTS


- Janani Krishna

TRIMURTHY DAY ..... March 21, 1998
Venue: Bridgewater temple
Boxed lunch prepared by volunteers
Attendence: 350
Donations collected: $1116
Gift to musicians: $116
Expenses: $620
Net: $380 (approx. $1.00 per head)
Paid 50% to the temple: $190
Net to TFAS: $190

UGADI ..... April 5, 1998
Venue: New Brunswick High School
Dinner: Madras Palace
Attendence: 800
Receipts:
Sponsor: $1000 (Logistic Solutions, Inc.)
Membership: $1935
Admission: $5630
Expenses: $4950
Net: $680 (excluding amount from sponsor)
(approx. $0.85 per head)

DRAMA BY MOVIE ACTORS ..... July 25, 1998
Venue: Matawan High School
Snacks catered: free
Attendence: 325
Receipts: $5000
Paid to artists: $2500
Expenses: $1750
Net: $750 (approx. $2.50 per head)

SUMMER PICNIC ..... August 2, 1998
Venue: Mercer County Park
Lunch/dinner prepared by volunteers
Attendence: 175
Receipts: $1050
Expenses: $529
Net: $521 (approx. $3.00 per head)



హైదరాబాదు లేఖ - ఆగష్టు 1998

స్వతంత్ర భారత స్వర్ణోత్సవ శుభాకాంక్షలు. వర్షాలు, శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతాలు, హైదరాబాదులో మహంకాళీ జాతరల, గణేషపూజలు యథావిధిగా జరిగాయి. హైదరాబాదులోని హుస్సేన్‌సాగర్ చుట్టూ నెక్‌లెస్ రోడ్డును విస్తుతపరచారు. నగరంనిండా ఫ్లైఓవర్స్ పెద్దెత్తున నిర్మిస్తున్నారు. రూపాయి విలువ మరింత పడిపోయింది. కిలో ఉల్లిపాయలు పదిరూపాయలు. కిలో కూరగాయలు నలభైరూపాయలు. నెల్లూరు జిల్లా జొన్నవాడ కామాక్షీదేవి సన్నిధిలో కోటి కుంకుమార్చనలు హైదరాబాదునుండి వెళ్ళి ప్రముఖదేవీ ఉపాసకులు పార్థసారధిగారు నిర్వహించారు. ఇటీవల లలితా సహస్రనామ బృందాలు రాష్ట్రంలో అన్నిచోట్ల ఎక్కువైనాయి. అలాగే ప్రతిచోటా షిర్డీసాయిబాబా గుడులు కడుతున్నారు.

నగరంలో రోడ్లను వెడల్పు చేసేపనిలో భాగంగా చాలా పెద్ద ఎత్తున భవనాలు, షాపుల నిర్మూలనకార్యక్రమం జోరుగా సాగుతున్నది. ఆరుద్ర స్మృత్యర్థం నగరంలో చాలా సభలు, సమావేశాలు జరిగాయి. పత్రికలు సంపాదకీయాలు వ్రాశాయి. బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రముఖ కళాకారుడు హరీంద్రనాథచటోపాధ్యాయ శతజయంతి ఉత్సవవాలు జరిగాయి. కిన్నెర ఆర్ట్‌థియేటర్సువారు ప్రముఖ సినీరచయిత వెన్నెలకంటి శతచిత్రోత్సవం నిర్వహించారు. చికాగోలోని వివేకానంద విగ్రహప్రతిష్ఠాపనకు ఇక్కడినుండి ఆత్మానందస్వామి వెళ్ళారు. ఆటా సభలకు సంబంధించిన సాంస్కృతిక సమాచారవార్తలు నగరానికి, తొలినాటి విశేషాలు తప్ప మిగిలినవి తగినిరీతిలో పంపలేకపోయారు. అట్లాంటా సదస్సువివరాలు కూడా అంతగా అందలేదు. దీనిని తెలుగుకార్యకర్తలు గుర్తించి సరిచేసుకోగలరు. ప్రముఖరచయిత రావూరి భరద్వాజ రచనలపై ఆయన డెబ్బది అయిదవ సంవత్సర ఉత్సావాలను పురస్కరించుకొని సాహితీసదస్సులు జరిపారు. వారు రచించిన ''సశేషం'' గ్రంథం శ్రీ భీమసేన్ నిర్మల్, శకుంతలాదేవిగారలు హిందీలోకి అనువదించి, ఆవిష్కరింపజేశారు. న్యూజెర్సీనుండి శ్రీ ప్రఖ్య మధుసూదనబాబుగారు వచ్చి తమ తల్లిగారు సుగంధికుంతల జ్ఞాపకార్థం సంగతపోటీలు నిర్వహించారు. ఆమె రచించిన పాటల కాసెట్లుకూడా ఇటీవల విడుదల అయినాయి. కంచి జయేంద్రసరస్వతిస్వామివారు హైదరాబాదులో చాతుర్మాస్యం నిర్వహిస్తున్నారు. వారి కరకమలములనుండి ఇవి ఆవిష్కరింపబడ్డాయి. పాటలను వాణీజయరాం, విజయలక్ష్మీ శర్మ ప్రభృతులు పాడారు. తెలుగుజ్యోతి ఆర్థికమైన ఇబ్బందులలో ఉన్నదనే వార్త ఇక్కడికి అందింది. అభిమానులందరినీ కలవరపరచింది. రెండునెలలకు కాక ప్రతినెలా పత్రిక వచ్చేటట్టు చూచే బాధ్యత అమెరికా తెలుగువారందరి పైనా ఉంది. సుప్రసిద్ధ చలనచిత్రదర్శకులు, పౌరాణికచిత్రబ్రహ్మ శ్రీ కమలాకర కామేశ్వరరావు గారు, ప్రసారభారతి అధ్యక్షులు, ప్రముఖ జర్నలిస్టు నిఖిల్ చక్రవర్తి, హైదరాబాదులోని యోగిని మాతా శివపార్వతి, ఢిల్లీలోని తెలుగు రచయిత భట్టిప్రోలు కృష్ణమూర్తి కన్నుమూశారు. టాంక్‌బండ్ రోడ్డుపై ట్రాఫిక్ రద్దుచేశారు. దానిని పర్యాటక కేంద్రంగా మార్చారు. నగరంలో బందిపోటు దొంగతనాలు ఎక్కువైనాయి. ప్రజల ప్రాణాలకు ఆస్తులకు రక్షణలేకుండా పోయింది. అర్చకసంఘం కార్యదర్శి ప్రకటనప్రకారం వివిధ దేవాలయాలలోని ఆస్తుల చోరీ కోట్లమీదనే ఉంటుందని వెల్లడి. ట్రస్టీలబాధలకు తట్టుకోలేక సికిందరాబాదు కనకదుర్గగుడిలో ఇద్దరు అర్చకులు ఆత్మహత్య చేసుకున్నారు. విజయవాడ కనకదుర్గ నగలు దొరికాయికానీ, ఆ నగలు ఒరిజినల్ కావని, కోర్టు కేసులో చెపుతున్నారు. ఈ కిరీటం తాను అమ్మవారికి ఇచ్చినదికాదని గుంటూరు ఎం.పి. శ్రీ రాయపాటి సాంబశివరావుగారి ప్రకటన.

విజ్ఞానదీపిక, సి.ఎస్.ఆర్ కళామందిర్ వఆరు పౌరాణిక నాటక సప్తాహం నిర్వహించారు. వరవిక్రయం, చింతామణి, సత్యహరిశ్చంద్ర వంటివానిపై మళ్ళీ మోజు పెరిగింది. భూనవిజయం ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి తరుచు ప్రదర్శిస్తున్నాము. ఇది పద్యనాటకాలపై సమాజానికి గల ఆదరణ సూచిస్తున్నది.

వారంరోజుల పాటు జరిగన పోస్టల్ సమ్మె వల్ల సంచారవ్యవస్థ బాగా దెబ్బతింది. ఆటోవారు, ఆర్టీసీవారు, నర్సులు, డాక్టర్లు, ఇలా భిన్న భిన్న వర్గాలవారు తమ డిమాండ్ల సాధనకోసం సమ్మెకు దిగ సమాజాన్ని కష్టపెడుతున్నారు. ప్రజాస్వామ్యానికి ఇవన్నీ సైడ్‌ఎఫెక్ట్. తప్పదు మరి. ప్రస్తుతానికి ఇవీ విశేషాలు. మళ్ళీ వచ్చేనెల కలుసుకుందాం. అందాకా సెలవు. ప్రేమతో మీ ప్రొఫెసర్ 'చారిత్రక నవలా చక్రవర్తి' ముదిగొండ శివప్రసాద్. 2-2-647/132 B, Central Excise Colony, Hyderabad - 500 013 AP, India. PHone: (040) 761 4668.


ఉత్తరాలు

ఇష్టం లేనప్పుడు పిలవడమెందుకు?

మహాసభలు నిర్వహించడం సులభంకాదు. ఎంతో ఆర్థికశక్తి, అంగబలమూ, యుక్తీ కూడా ఉండాలి. అమెరికాలోని తెలుగువారికి తెలుగుభాష పైన తెలుగునేల పైన అభిమానం ఉండటం సహజం కాని, సభల నిర్వహణలో ప్రతిసారీ విఫలమౌతున్నారు.

లోగడ ఫిలిం గ్లామర్‌తో శ్రీదేవిని పిలిచారు. హిందీభాష మాట్లాడేవారు షారుఖ్ ఖాన్‌ను పిలిచారు. దొందూ దొందే. డెట్రాయిట్ సభలకు వచ్చిన ఆంధ్రభూమి శాస్త్రిగారిని, ప్రముఖ జర్నలిస్టు శ్రీ నివాసరెడ్డి ప్రభృతులను పలుకరించినవాడే లేడు. కిన్నెర ఉషాగాయత్రిని పిలిచి ప్రోగ్రాం లేకుండా పామ్మన్నారు. సి. నారాయణరెడ్డికే అవమానం జరిగితే ఇక సామాన్య ఆహ్వానితుల సంగతి చెప్పేదేముంది? చేతకానప్పుడు సభలను నిర్వహించడమెందుకు? పిలిచి అవమానించడమెందుకు? అమెరికాకు పోయినా తెలుగువారు కుల, పార్టీ రాజకీయాలు వదులుకోకపోవడం విచారకరం....

-శ్రీమతి జి. కిమ్మీర, సికిందరాబాదు.



VENKAIAH DAMA MS. CLU. ChFC

INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE **(HINDU TEMPLE BLOCK)** FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS
OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



500,000 Level Premium Term Insurance

	10 yr. Level		20 yr. Level	
	Male	**Female**	**Male**	**Female**
20	339	264	374	299
30	349	269	399	319
40	574	499	744	649
50	1064	839	1429	1164

Low Premium Permanent Insurance

200,000 Insurance

	Yrly. Prem.		**Yrs. Payable**				**Cash Value**	
					20 yrs.		**Age 65**	
	Male-Female		**Male-Female**		**Male-Female**		**Male-Female**	
20	1656	1410	13	12	40880	34460	277000	245700
30	2218	1870	12	12	58550	49290	180600	150690
40	3282	2684	10	11	71370	62800	101900	89750
50	4848	3798	10	11	96340	85270	*96340	*85270

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

Northwestern Mutual Life®

The Quiet Company

మెఱుపులు : తెలుగు, తెలుగు, తెలుగు

– వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ.

వయసులో పెద్దవారవుతున్న తెలుగువారు–అమెరికాలో నివసించే తెలుగువారు–కలుసుకొంటున్నప్పుడు క్రమంగా–అంటే పది పదునైదేళ్ళ క్రితం లేనంతగా–తఱచుగా వస్తున్న సంభాషణ విషయాలలో ముఖ్యమయినది తెలుగును గుఱించి, తెలుగు రచనను గుఱించి కాదు. అది ఏ కొద్దమంది అయినా ఎప్పటిలాగానే చేస్తూవుంటారు. సమస్యగా చర్చిస్తున్నది "మన పిల్లలకు తెలుగురాదే" అని. దీనిలో గుప్తమైన తపన ఒకటి ఉంది, వారికి "తెలుగు వస్తే మంచిది," అని. ఈ వాక్యం చాల భావగర్భితమైనది. అందులో ప్రధానంగా ఒక క్లిష్టమైన ప్రశ్న దాగి ఉంది, "ఎవరికి" అని. తెలుగుకా, మనకా (అనగా పెద్దలకు), వారికా (పిల్లలకు)?

"తెలుగుకు" అన్న అభిప్రాయం మనం అంతగా పట్టించుకోనక్కఱలేదు. అమెరికాలోని తెలుగువారికి తెలుగు రాకపోయినా, తెలుగు జీవించియే ఉంటుంది. (బ్లడ్ కౌంట్ వగైరాలెలా ఉంటాయన్నది వేఱే ప్రశ్న; ఇండియాలోనే ఈ విషయంలో ప్రామాణ్యాలు నీరసిస్తున్నాయి.)

"పెద్దలకా?" ఏమో. సమాధానం రూఢిగా అవునని వక్కాణించలేము. ఈ పెద్దలే తమ పిల్లలు పిల్లలై ఉన్నప్పుడు తగిన కనీసపు–శ్రద్ధలు తీసుకొని ఉంటే వారికీనాడు ఈ ప్రశ్నవచ్చే అవసరం ఉండేదికాదు. అయినా తమకు, పిల్లలకు ఇంగ్లీషు ఉన్నదిగా మధ్యవర్తిగా. కాకపోతే, ఇండియాలో దిగబడ్డ–లేక ఇక్కడకు అప్పుడప్పుడు వచ్చే–తాతలకు, అమ్మమ్మలకు, నాయనమ్మలకు–మంచిది. నిజమే. కాని ఇది ఎంత బలవంతమైన కారణం?

చివరకు, "పిల్లలకే" అది మంచిది అన్న అంశానికి వద్దాం. అమెరికాలో తెలుగుకు భవిష్యత్తు ఉండాలంటే అది ఉపయోగించే యీ వర్గంనుండి తెలుగుకొఱకు ఉత్సాహం ఉండాలి. ఆర్థిక శాస్త్ర పరిభాషలో చెప్పాలంటే. వారు వినియోగదారులు; ఈ భాషకోసం వారి దగ్గఱనుండి ఎంత "గిరాకీ" (డిమాండు) ఉంటుందో దాని ఉపయోగం, దాని భవిష్యత్తు అంత ఎక్కువగా ఉంటుంది.

ఈ "గిరాకీ" అన్నది నేరుగా వారిలో ఇప్పుడు ఉన్నదేకాదు–అది తక్కువగా ఉండవచ్చు–వారిలో అది ఉత్పన్నమై క్రమంగా పెరిగేట్లు చేయవచ్చు. ఈ విధంగా లేని "గిరాకీ"ని పుట్టించటం కాని, ఉన్న సూదిమొనంత దానిని కొండంతగా చేయటంగాని సాధ్యమవుతుంది. తిరిగి ఆర్థిక పరిభాష ఉపయోగిస్తే, "కమ్మర్షియల్స్", ప్రకటనలు (అడ్వర్టయిజుమెంట్సు) "గిరాకీ" ని హెచ్చుచేసే సాధనాలుగదా. అలాంటివే మనము తెలుగు విషయంలో కూడ చేయవచ్చు; నా ఉద్దేశ్యంలో చేయాలి. ఎందుకంటే అది దీర్ఘకాలంలో వారి మంచికోసమే, "మన" కోసం కాదు. కాని వారీసత్యం తమ ఈ వయస్సులో గుర్తించలేక పోతున్నారు. ఇంట్లో , తెలుగు రానందువల్ల, వారికేమీ లోటు జరగటం లేదు. బైటనో, ఇది అసలు అనవసరం. కనీసం తెలుగువారి సమావేశాలలో గాని, భోజన సల్లాపాలలో కాని ఇది అవసరమా అంటే, అసలు పెద్దవారే ఇంగ్లీషులో పుట్టి పెరిగినట్లు మాట్లాడుతూ ఉంటారాయె. మఱి?

ఇక్కడ ఒక వ్యాఖ్యానవాక్యం అవసరం. తెలుగు గొప్పభాష, అది అమెరికాలో అందఱు–లేదా–విద్వాంసులు–తెలుసుకోవాలి, అన్న ఉద్దేశ్యం వేఱు. అది మన భగవద్గీతను గుఱించి అందఱు తెలుసుకోవాలి, అది గొప్పగ్రంథం కాబట్టి, అన్నటువంటి చూపే. దానికి ఎవ్వరూ ఎదురు చెప్పరు; నేనూ చెప్పను.

కాని అది తెలుగుకు "అమెరికాలో భవిష్యత్తు ఉన్నదా" అన్న ప్రశ్నను పరిష్కరించే సమాధానం కాదు. మన ప్రశ్న నిజంగా పరిమితమయినది. "అమెరికాలోని తెలుగువారిలో తెలుగుకు భవిష్యత్తు ఉన్నదా" అని; అంతేకాదు, "ఉండవలెనా" అని. ఈ రెండుప్రశ్నలు విశ్లేషించి, వాటి లోతులు ఉద్యమస్థాయిలో కాకుండా పరిశీలించ వలసిన అవసరం ఉంది.

మొదటి ప్రశ్నకు సరియైన సమాధానం కోసం, ఇక్కడి తెలుగువారి జనసంఖ్యాసంబంధమైన విశేషాలు కొన్ని చూచాయగానైనా తెలుసుకోవాలి. గట్టి సంఖ్యలు నా దగ్గఱలేవు. ఈ క్రింది కల్పన శాస్త్ర సమ్మతమైన ఊహగానే పరిగణించండి. క్రింది బొమ్మలో ఎ.బి.సి.డి.ఇ.ఎఫ్. వర్గాలున్నాయి. ప్రతి వర్గంలోని సంఖ్యను మీ యిష్టం వచ్చినట్లు మార్చుకోవచ్చును, విశ్లేషణ చేయటమే ప్రధానం ఇక్కడ.

ఎ. చాలరోజులనుండి యిక్కడ ఉండి–వయసులో పెద్దవారు అవుతున్నారనుకొన్నామే–వారు. వీరిని కొందఱు ఫస్టు జెనరేషన్ అని వ్యవహరిస్తారు. వారికందఱకు తెలుగువచ్చు–తెల్లగడి.

బి. ఎ. యొక్క సంతతి, కొద్దిమంది వారితో ఇండియానుండి వచ్చి ఉంటారు. వీరిలో కొందఱకు తెలుగు వచ్చు–తెల్లగడి. కొందఱకు ఏదోకొంతగా మాట్లడటం, కనీసం అర్థం చేసుకోవటం వచ్చు–నిలువు గళ్ళు. మిగతవారికి–బహుశా ఎక్కువశాతానికి–తెలుగు రాదు, ప్రజ్ఞకు వారి తలితండ్రులు "ఏదో కొంచెంగానండి" అన్నా వీరిది ... గడి. వీరిప్పటికే మంచి సంఖ్య.

సి. బి యొక్క సంతతి క్రమంగా కలుగుతుందిగదా. తాతలయిన ఎ వర్గం వారిని చూస్తూనే ఉన్నాం. వీరిలో ఈ గళ్ళ నిష్పత్తి ఇంకా స్పుటంగా ఉంటుంది, తెలుగుకు నిరనుకూలంగా.

డి. ప్రస్తుతం ఇండియానుండి వస్తున్నవారు. ఈ ప్రవాహం ఉంటూనే ఉంటుంది; నాచురలైజేషన్ శాఖ వారి దయను బట్టి నిలిచిపోతుంది, ఏ కొంతగానైనా.

ఇ. డి యొక్క సంతతి, ఇండియానుండి వచ్చినవారు. డి తో పాటు వీరిదీ తెల్లగడియే.

ఎఫ్. ఇ యొక్క లేక ఇక్కడకు వచ్చిన డి యొక్క సంతతి. చరిత్ర తిరిగి వస్తుందన్న సామెతకనుగుణంగా వీరి గళ్ళశాతాలు కూడ బి కి సమానాంతరంగా ఉంటాయి; బహుశా తెల్లగడి బాగా తగ్గవచ్చు. ఎందుకంటే ఈ పిల్లలు, అప్పటికీ అమెరికన్లుగా స్థిరపడిపోయిన సి వర్గం యొక్క ప్రభావం క్రింద ఉంటారు, స్కూలులోను, బైట.

(see the diagram on the next page)

ఈ చిత్రం యొక్క కాలచట్రం దీర్ఘమైనది. ఇప్పటివారి మనుమళ్ళ తరం దాకా విస్తరించి ఉంది. ఆ పైని "యధాతథం"తెలుగు, తెలుగు, తెలుగు అని మనం గోలపెట్టినా.

కానీ ఈ చట్రంలోని గళ్ళను మార్చటానికి ఒకటే నిశ్చితమైన ఉపాయం ఉంది. పిల్లలకే తెలుగు కావాలి అనిపించాలి. అప్పుడు వారి గిరాకీ లేక ఆసక్తి ఎక్కువ అవుతుంది. తెలుగు వారి నోట పల్కటానికి, వారిచేత గిలకబడటానికి పరిస్థితులు ఏర్పడతాయి. అలాంటి అనుకూలపరిస్థితులు ఏర్పడితే అమెరికాలో తెలుగుకు భవిష్యత్తు ఉంటుంది. ఏ కొలదిమందో రచనలు చేసుకుంటూ సారస్వతసమూహాలలో ఎలాగో కలుసుకుంటూనే ఉండటంతోను, తెలుగుసంఘాలు ఏడాదికి రెండో మూడో విందు సభావినోదాలు ఏర్పాటుచేయటంతోను కాదు. నిజానికి ఆ "సమూహాలు" ఎలాగో చిన్నవి గదా – దేకుతూనే ఉంటాయి గాని, ఈ పెద్ద సంఘసభలు నీరసిస్తాయి. తెలుగుతనం ప్రత్యేకంగా లోపించి I cannot speak in Telugu అనే ఉపన్యాసాలు ఎక్కువవుతాయి.

మౌలికంగా తెలుగు భవిష్యత్తుకు హృదయ రక్తనాళం తెలుగువారిలో, ముఖ్యంగా చిన్నవారిలో – రెండవ జెనరేషన్ అంటారు – తెలుగు పైనగల ఆసక్తి మీద ఆధారపడిఉంటుంది. ఆర్థికపరిభాషలో అది గిరాకీ (Demand) తో సమానం, అని

ఇందాకనే చెప్పాను. అది లేక మిగత ప్రయత్నాలు వృధా, ఒక్కమాటలో చెప్పాలంటే.

మఱి, యీ ఆసక్తి ఎలా కలిగిస్తాము? నేను తెలుగుజ్యోతిలో 'మనము, తెలుగు....' అన్న శీర్షిక క్రింద రెండు వ్యాసాలు వ్రాశాను. అక్టోబరు, నవంబరు 1995 సంచికలలో. అందులో ఎన్నో మార్గాలు సూచించాను. అవి తిరిగి వ్రాసే కోర్కె నాకు లేదు. దయఉంచి అవి ఒకసారి చూడండి. ఒక్కమాట అని సూచించి మూడేళ్ళయింది. కాని ఒక్కటైనా ఎవరూ ఆచరణలో పెట్టలేదని తోస్తున్నది. తెలుగు వారం.

విశ్లేషణాత్మకంగా, ఈ ఆసక్తి ప్రేరణ రెండువిధాలుగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఒకటి, తలిదండ్రులు సహజసంసారప్రవర్తనలలో అది పిల్లలకు కలిగేట్లు చేయటం. ఇది వ్యాచ్యంగా కూడా ఉండనక్కఱలేదు. అయితే ఈ సాధనంపైన పేర్కొన్న బి వర్గంమీద ఇప్పుడు దరిదాపు అసంభవం. సి వర్గంమీద యిలాంటి ప్రభావం బి వర్గంనుండి రావాలి, కానీ అది అసహజం కదా, కనీసం డి వర్గంనుండి అయినా మనం శ్రద్ధ తీసుకోవచ్చు, వారుకూడ వెనుకటి బోనులో పడేముందే.

ఇక రెండవ సాధనం – బి, సి, వర్గాలకు ఉపయుక్తమయింది. సంభాషణ పారస్పర్యం (continuous dialogue). అంటే, ఒకసారి ఏ కారు దిగుతూనో కాదు, సంభాషణధోరణి, క్రమపద్ధతిలో ఇప్పుడు, అప్పుడు, ఇప్పుడు, అప్పుడు ప్రస్ఫుటమై ఉండాలి. ఇది రెండు విధాలుగా విశదీకరించవచ్చు.

మొదటిది – ప్రతివ్యక్తికి వెనుక లేక అతనిని మించి అతనిమీద ప్రభావం చూపగల్గిన– కొన్ని తొలగించలేని – అదృశ్యప్రభావాలుంటాయి. జాతి, దేశం, సంస్కృతి, ఉపసంస్కృతి ఇలాంటివి. అమెరికాలో ఉన్న తెలుగువారిమీద మొదటి రెండు మిగత అమెరికన్లతోపాటు ప్రభావం చూపించినా, తమ అనాది భారతసంస్కృతి అన్నది తమమీద ప్రత్యేక ప్రభావం – మనం వద్దు అన్నా – చూపుతుంది. మొన్న బ్రిడ్జివాటర్ గుడికి కుంభాభిషేకానికి ఎన్ని వేలమంది తెలుగువారు వచ్చారో చూడండి. ఈ ఉదాహరణను కొంచెం పొడిగించి ఆలోచిస్తే సంస్కృతికి క్రింద మెట్టుమీద ఉప సంస్కృతి ఒకటి ఉంటుంది. దీని ఆవశ్యకత సుఖంలో కాని దుఃఖంలో కానీ ఎంతగానో ఉంటుంది. చుట్టు ప్రక్కల మిగత అమెరికన్లు ఉన్నారుగదా అన్నది కేవలం అనుభవంలేని సాధారణీకరణ. ఈ ఉపసంస్కృతిలో ఉన్న ఆనందం, వెచ్చతనం, మమకారం మిగత స్థాయిలలోని వర్గసంబంధాలలో ఉండదు. అంతేకాదు, మిగత ఉపసంస్కృతులు స్ఫుటంగా ఉన్నకొలది, ఉదాహరణకు గుజరాతీ, తమిళ – అదిలేక తెలుగువారు మనోబాధను చెందుతారు. ఇది అనుభవంమీద కాని ఈ బి, సి. వర్గాలకు అవగాహనకాదు. ఇదివారికి తేటతెల్లమయ్యే మార్గాలు ఏ వర్గం వారు ఆలోచించి ఆచరణలో పెట్టాలి. 'భవిష్యత్తు ఉండవలెనా' అని ప్రత్యేకించిన ప్రశ్నకు సమాధానం ఇక్కడ దొరుకుతుంది. భవిష్యత్తు చివరకు ఎలా ఉన్నా, అది 'ఉండవలసిన అవసరం' ఉందని నా తలంపు – ఈ ఎదురులేని కారణంగా.


రెండవది – బి, సి, వర్గాలతో నిరంతర సంపర్కం. ఈ విధంగా ఏ వర్గం వారు తమతరం వారి విలువలను, శాసించినట్లుకాక, పిల్లలకు ఆసక్తికరంగా అందజేయాలి. మన సంఘసభలలో చూడండి, వారు అసలు రావటమంటూ ఉంటే, వారు వేటేగదిలో గంతులు వేసుకుంటూ పీట్జా కోసం వేచివుంటారు. ఈ మధ్య ఒక క్రొత్త వైఖరి గమనించాను. పెద్దవారు (అనగా ఏ వర్గం వారు) ఒక వినోదసభా నిర్వహణ బి వర్గంవారికి యిచ్చి చూడండి అంటున్నారు. ఇది వాంఛనీయమే కాని, ఏ, బి, వర్గాలు కలిసి చేసిన దాని ఫలితాలు వేరుగా ఉంటాయి. 'మీరు, మేము కలిసిచేసేది ఒకటే, రండి' అన్న సహకార సంపర్కం ఎంతో మేలు. అది ఇంతవఱకు అంత స్ఫుటంగాలేదు.

పైన పేర్కొన్న రెండు సాధనాలకు అప్పుడే కాలదోషం పట్టింది. కాని, ఇప్పటికైనా, కొంతగానైనా చేయగల్గితే, మెల్లగా ఉపయోగం కల్గవచ్చు. ఈ విధంగా పెద్దలు, ఏ వర్గం తరంవారి, విలువలను బి,సి వర్గాలవారు తమంతట తామే అర్థం చేసుకుంటారు, చెప్పించుకోకుండా. అప్పుడు తెలుగు ఉపసంస్కృతికి స్థానం చక్కగా ఉంటుంది. తెలుగుకోసం ఆ ఉపయోగదారుల వర్గంనుండి గిరాకీ పెరుగుతుంది.

వారికి తెలుగు భాష అనేకవిధాలుగా ఏ కొలదిగానైనా నేర్పగల్గితే, ఎంతో మంచిది. (నా వెనుకటి వ్యాసాలు చూడండి) చుఱుకైనవారు కావటంచేత సులభంగా నేర్చుకోగలరుకదా. డి,సి వర్గాలైనా తొలినుంచీ తెలుగుమార్గంలో చరించేటట్లు చూడాలి.


తెలుగు ప్రపంచభాషలలో ఒకటి అని, లేదా చాల మధురమైనదని గుర్తింపు అమెరికాలో రావాలంటే అవలంబించవలసిన విధానాలు వేఱు. అమెరికాలోని తెలుగువారిలో తెలుగుకు భవిష్యత్తు ఉండాలంటే ఆచరించవలసినమార్గాలు వేఱు. ఈ రెంటిని కలిపి ఒకే సాధనందేనితోనైనా సాంధించాలనుకుంటే ఫలితాలు అస్పష్టంగా ఉంటాయి.

క్లుప్తమైన ముగింపు – తెలుగురాని మనవారిలో తెలుగుకోసం అర్థన, ఆసక్తి కలిగించాలి. ఈ వరుసను, సమస్యను తఱుక్కొకపోతే తెలుగు తెలుగు తెలుగు అన్న మన తపన తపనగానే నిల్చిపోతుంది. మనం ఏ ఉపాయాలు చిత్రించినా, ఈ అర్థనను పెంచుతయ్యా అన్న ప్రధానప్రశ్నకు అనుగుణంగా ఉండాలి. మఱొకమాట. ఇది ఎలాఉన్నా, రచయితలు – కథకులు, కవులు, వ్యాస నవలా నాటక కర్తలు – తెలుగువారిలో ఉంటూనే ఉంటారు ఈ ప్రవాసదేశంలో కూడ. వారి సమైక్యం కూరుస్తూ ఉండవలసిన ఆవశ్యకత కూడ ఉంది. అయితే అది వేఱే సమస్య.



Hindu Temple And Cultural Society Of USA, Inc.
Sri Venkateswara Temple (Balaji Mandir) & Community Center
(Non-profit tax exempt organization, ID# 22-3003436)
780 Old Farm Road, Bridgewater, NJ 08807
Telephone: (908) 725-4477

In Aid of the construction of Sri Venkateswara Temple



presents

A Grand Carnatic Music Vocal Concert

by

MAHAMAHOPADHYAYA
DR. NOOKALA CHINNA SATYANARAYANA

accompanied by

Madhuri Devi on Veena
Ravindra on Mridangam

On October 10, 1998 Saturday 6:30 PM
At Sri Venkateswara Temple Auditorium; Bridgewater; NJ

Admission: $10 per person

Dr. Nookala Chinna Satyanarayana is the Principal of the Government College of Music and Dance, Hyderabad. He is an impressive performer, an excellent teacher, a creative artist, a music research scholar and a musicologist. His renderings are equally delectable with sweet melody and traditional flavor. He is known for his predilection for the mood and meaning of the composition apart from the melody. He elucidates the meaning of "*Endaro Mahanubhavulu*" with such evocative illustrations that the pundits and pamaras will be equally filled with the lofty inner meaning of the composition. He is a composer and a music director, and will enthrall you with an unforgettable evening. **A performance not to be missed.**

Madhuri Devi, hails from a family of musicians, an avid veena player, is an AIR and Doordarshan performer. She is the disciple of Late Emani Sankara Sastry and Veena Mastreo Dr. Chittibabu.

Ravindra Tejasvi is an award winning mridangam player. Frequent performer on AIR and Doordarshan. Participated in many sabhas. He is a PhD student researching the influence of Natya Sastra on Traditional Performing Arts in India.

For tickets and information, please contact:

Sankara Rao Polepalle	732-264-7422
Temple	908-725-4477

అణుశక్తి ఆయుధాలు – ఇండియా ప్రయత్నాలు

ఎట్టిది ఇండియా చరిత్ర యెందుకీ అణుశక్తి ఆయుధాలు
ప్రతివాడు ప్రశ్నించాడు, నిలదీసి అడిగినట్లనిపించింది
వచ్చింది సూటిగ నిక్కచ్చిగ చెప్పవలసిన సమయం
టామ్, డిక్, హారీలకే కాదు–తెలియాలి తప్పక
ఆలబ్రైట్‌కు–జగదేక నాయకుడు క్లింటన్‌కు కూడ!
ఏబది సంవత్సరాల ప్రజాస్వామ్యం భరతదేశం
ప్రపంచాన పెద్దదైన ప్రజారాజ్యం ఇండియా
పురాతన చరిత్ర గల దేశం–పరులు పాలించి, పీడించినది
వివిధ మతాలవారు సహజీవనం చేసే గొప్పదేశం
ప్రపంచపటంలో ఆణిముత్యమై వెలుగొందేది ఇండియా!
పరిస్థితుల ప్రభావం తప్పదు మనిషికి, దేశానికి,
చేసింది ఇండియా యుద్ధాలు– చైనా పాకిస్తాన్‌లతో
చైనాతో పోరాటం ఇండియాకు గొప్ప కనువిప్పు
గుర్తించబడింది దేశరక్షణ ప్రథమ కర్తవ్యమని
పెంచుకుంది రక్షణను, పెంపొందించుకుంది ఆత్మగౌరవం
అయిదు దశాబ్దాల పూర్వం మొదలయింది పోటీ
సోవియట్ రష్యా అమెరికాలు నువ్వెంత, నీవెంత అనుకున్నాయి
అణుశక్తి పై తీవ్ర పరిశోధనలు – మారణాయుధాలకు నాంది
విజృంభించింది పోటీ – పెంచుకున్నారు దారుణ ఆయుధాల లిస్టు
సంపాదించుకున్నారు ఎవరికి వారు సర్వనాశన శక్తి!
అమెరికా రష్యాల పోటీతో జనితమైన అణుశక్తి పరిశోధన
ఇతర దేశాలనాకర్షించింది–చిన్న దేశాలు కూడ మోజుపడ్డాయి
బహిరంగంగానో అజ్ఞాతంగానో కృషి మొదలయింది
అమెరికా రష్యాలు మిగిలిన ప్రపంచంతో పలికాయి చిలకపలుకులు
వద్దు ఈ మారణాయుధాలు– చేయకండి పరిశోధనలంటూ!
అమెరికా, రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, చైనాలు న్యూక్లియర్ సూపర్ పవర్స్
ప్రపంచానికి అంతిమ రక్షకులమని వారే నిర్ణయించుకున్నారు
వారి సంఘంలో మిగిలిన దేశాలకు లేదంటున్నారు తావు
నయాన, భయాన తమ ఆధిక్యాన్ని రక్షించుకోవాలిగా!
ఆ ధ్యేయమే మహాపంచకాన్ని కలిపింది మరేదీలేదు!
తొంబది కోట్ల ప్రజానీకానికి మతృభూమి ఇండియా
ఒక ప్రక్క చైనాలో వేరొకప్రక్క పాకిస్తాన్‌తో సరిహద్దులు
కావలసిన రక్షణ ఎంత? ఎవరు నిర్ణయించగలవారు?
భారతపౌరులు, వారి నాయకులు కాదు మహాపంచకం
తెలియజెప్పాలి ఈ విషయం–చేయాలి ప్రపంచానికి స్పష్టం!
నిర్ణయించుకుంటే ఇండియా కాగలదు సూపర్‌పవర్!
త్వరలో చూడగలుగుతుంది శక్తిశాలులను ముఖాముఖీ
ఇతరుల కన్నెఱ్ఱలు బెదిరింపులు తాత్కాలికాలు
దేశ సంరక్షణకు ధైర్య, స్థైర్య, త్యాగాలు అత్యవసరం
ఇండియా నిర్ణయించుకోగలదు తన భవిష్యత్తు తానే!
ఇండియాలో పుట్టి పెరిగిన వారు ఇతరదేశాలలో ఉన్నవారు
కలరు కోట్లాదిప్రజలు ప్రపంచంలో నలుమూలలా
ఉంది మనకుకూడ కొంత బాధ్యత–వీలైనంత సహాయం జరగాలి
మనద్వారా తల్లిదేశానికి సందేశమిదే అందరకు
మీ ద్వారా ఇతర సహృదయులకు–ఇండియా శ్రేయోభిలాషులకు!

– కుటుంబరావు తుమ్మల, Waldorf, MD

ఆంధ్రభూమి

భానుమతికి రాజా లక్ష్మీ అవార్డు

విశాఖపట్నం, ఆగస్ట్ 14: అంగరంగాలతో విశిష్టమైన ప్రతిభాపాటవాలు కనబరుస్తూ విశ్వవ్యాప్తమైన సేవలందిస్తున్న ప్రముఖులకు శ్రీరాజాలక్ష్మీ ఫౌండేషన్ ప్రతి ఏటా అందిస్తున్న పురస్కారాలను 1998 సంవత్సరానికి గాను ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ పి.వి.రమణయ్యరాజా ప్రకటించారు. ఫౌండేషన్ అందిస్తున్న రాజాలక్ష్మీ అవార్డుకు ప్రముఖ సినీ నటి, దర్శకురాలు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పద్మశ్రీ డాక్టర్ భానుమతీరామకృష్ణను ఎంపిక చేశారు. 'వరవిక్రయం'తో సినీ నటిగా రంగప్రవేశం చేసిన భానుమతి సినీ రంగంలో దాదాపు అన్ని శాఖలు నిర్వహించిన ఘనత ఆమెదే.



నటిగానే గాక దర్శకురాలు, గాయిని, నిర్మాత, రచయితగా కూడా పేరుగాంచిన ఈమె పలు సేవా సంస్థల ద్వారా సామాజిక సేవ కూడా చేస్తున్నారు. తమిళ సినిమా 'అన్నై', తెలుగు సినిమాలు 'అంతస్తులు', పల్నాటియుద్ధం'లకు ఉత్తమ నటిగా అవార్డులు పొంది 1966లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు కూడా అందుకున్నారు. రాజాలక్ష్మీ అవార్డు క్రింద డాక్టర్ భానుమతి లక్ష రూపాయల నగదు, ప్రశంసా పత్రాన్ని అందుకుంటారు. ఈ అవార్డు పొందినందుకు గాను ఆమె అమెరికాలోని న్యూజెర్సీలో ఉన్న 'తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ' ఆహ్వానంపై అక్కడికి వెళ్లి సొసైటీ నుండి 'డాక్టర్ కె.వి.రావు అండ్ డాక్టర్ జ్యోతిరావు అవార్డు' క్రింద రెండు వేల అమెరికన్ డాలర్లు బహుమతిగా స్వీకరిస్తారు.

కె.రామలక్ష్మికి సాహితీ పురస్కారం

శ్రీరాజాలక్ష్మీ ఫౌండేషన్ అందిస్తున్న రాజా-లక్ష్మీ లిటరరీ అవార్డును సుప్రసిద్ధ రచయిత్రి కె.రామలక్ష్మికి ఆగస్టు 15నచెన్నైలో జరిగే ఒక కార్యక్రమంలో బహూకరిస్తారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ నుండి 'యువరాజు' నవలకు సాహితీ అవార్డు అందుకున్న రామలక్ష్మి 'స్వతంత్ర'లో సబ్‌ఎడిటర్‌గా జర్నలిజం వృత్తిని ప్రారంభించి ఆనాటి సుప్రసిద్ధ సంపాదకులు ఖాసా సుబ్బారావు శిక్షణలో జర్నలిజాన్ని బోధిస్తున్నారు. 'ఆంధ్రమహిళా మాస పత్రిక సంపాదకురాలుగా సేవలందించిన ఈమె 60కి పైగా వివిధ రకాల రచనలు చేశారు. వీటిలో ఆమెకు పేరుప్రఖ్యాతలు తెచ్చిపెట్టినవి 'ఆడది', 'అందుకో ఈ ప్రేమలేఖ' వంటివి ఉన్నాయి. రామలక్ష్మి ఆకాశవాణి, దూరదర్శన్‌లో ప్రసారమైన పలు నాటికలకు కూడా రచన చేశారు. రాజాలక్ష్మీ లిటరరీ అవార్డు క్రింద ఫౌండేషన్ నుండి రామలక్ష్మి పది వేల రూపాయలు, ప్రశంసాపత్రాన్ని, 'మాన్-మాప్' అవార్డు క్రింద మరో పది వేల రూపాయలు, న్యాయార్కుకు చెందిన కలశపూర్ శ్రీనివాసరావు నుండి పది వేల రూపాయలు, డాక్టర్ జనుని, డాక్టర్ కొచ్చెర్లకోట కృష్ణ నుండి మరో పది వేల రూపాయలు అందుకుంటారు.

గోదా సుబ్రమణ్యశాస్త్రికి వైదిక పురస్కారం

వ్యాకరణం, తర్కం, వేదాంతములతో పాటు ఇతరవైదిక ప్రక్రియలందు పరిపూర్ణత సాధించిన ఋగ్వేద పండితులు మహామహోపాధ్యాయ గోదా సుబ్రమణ్యశాస్త్రిని లక్ష్మీ-రాజా వైదిక పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ అవార్డు క్రింద ఆయనకు ఫౌండేషన్ తరపున పదిహేను వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేస్తుండగా, హైదరాబాద్‌కు చెందిన కె.వెంకటరావు మరో పది వేల రూపాయల నగదు బహుమతిని అందిస్తారు.

కె.ఎస్.ఆనంద్‌కు 'గురువును గుర్తించండి' అవార్డు

ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించేందుకు గాను రాజాలక్ష్మీ ఫౌండేషన్ నెలకొల్పిన 'గురువును గుర్తించండి' అవార్డుకు విశాఖలోని జింక్ స్మెల్టర్ సీనియర్ సెకండరీ స్కూలు ప్రిన్సిపాల్ కె.ఎస్.ఆనంద్‌ను ఎంపిక చేశారు. ఈ అవార్డు క్రింద ఫౌండేషన్ ఆయనకు పది వేల రూపాయల నగదును, ప్రశంసాపత్రాన్ని బహూకరిస్తుంది. డాక్టర్ భానుమతీరామకృష్ణకు మాత్రం రాజాలక్ష్మీ అవార్డును నవంబర్ 19న చెన్నైలో నిర్వహించే ఒక భారీ కార్యక్రమంలో అందజేసి గౌరవిస్తారని రాజాలక్ష్మీ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ రమణయ్యరాజా తెలిపారు.

వేమన్న వేదం

మాడుగుల భాస్కరశర్మ, Hanmakonda, AP

ఆంధ్రసారస్వత ప్రపంచంలో ప్రగతిశీల ప్రజాకవి ఉత్తమ సంఘసంస్కర్త, నీత్యుపదేశకుడు, కారణ విమర్శకుడు, మానవతావాది. అఖిలాంధ్ర ప్రజాహృదయమును చూరగొనిన అభ్యుదయవాది వేమన. వేమన్న నీతి కవియే గాక వేదాంత కవికూడా. వేమన్న చెప్పినదే వేదమని విఖ్యాతి గడించిన విజ్ఞాని. విశ్వదాభిరామ అనగా సమస్తముని ఇచ్చు దేవునకు ఇష్టుడైనవాడా అనే మకుటముతో సాధారణ జనరంజకభాషలో తన వేదాంతమును వివరించెను.

ఆయన మూర్ఖపద్ధతిని వివరిస్తూ –

ఎంతచదువూ చదివి యెన్నిటి విన్నను
హీనుడవగుణంబు మానలేడు
బొగ్గు పాలగడుగబోవునా నైల్యంబు
విశ్వదాభిరామ వినుర వేమ.

నల్లనిబొగ్గును పాలతో గడిగినను దాని నలుపు పోనట్లుగా మూర్ఖుడు ఎంత చదివినను, ఎన్ని మంచిమాటలు విన్నను, తన చెడ్డగుణములను వీడడని వేమన్న తెలిపాడు.

దాంభికపద్ధతిని ఆయన ఈ విధంగా వివరించారు.

ఆత్మశుద్ధిలేని యాచారమదియేల?
భాండశుద్ధిలేని పాకమేల?
చిత్తశుద్ధిలేని శివపూజలేలరా? అన్నాడు.

పండితులను తాను విద్యత్పద్ధతితో ప్రాసిన పద్యాలలో అనేకవిధాలుగ ప్రశంసించాడు.

ఉప్పుకప్పురంబు నొక్కపోలికయుండు
జూడజూడ రుచుల జాడవేఱు
పురుషులందు పుణ్యపురుషులు వేరయా

అని పుణ్యపురుషుల ప్రత్యేకతను చాటాడు.

ఆయన అర్థపద్ధతిలో పామరులనోట తిరుగునట్లు పద్యాలలోయిలా అన్నాడు.

ఉప్పులేనికూర యొప్పదు రుచులకు
పప్పులేని తిండి ఫలము లేదు
అప్పులేనివాడె యధిక సంపన్నుడు అని అన్నాడు.

నేడుకూడ ప్రజలనాల్కలలో ఆడుతున్న దుర్జనులను గూర్చి పద్యమొకటుంది.

అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు జల్లగాను
కంచుమ్రోగినట్లు కనకంబు మ్రోగునా.

దుష్టుడు మంచివాడు ఇందులో కంచు బంగారంలతో పోల్చబడ్డారు.

సజ్జనుని లక్షణము వివరిస్తూ ఇలా అన్నాడు.

చంపదగినయట్టి శత్రువు తనచేత
చిక్కెనేని కీడు జేయరాదు
పొసగమేలు చేసి పొమ్మనుటే చాలు.

కులమతభేధాలను విడనాడాలని దైవపద్ధతిలో.

ఏది కులము నీకు? ఏది మతంబురా?
పాడుకొనుము మదిని పక్కవె
యాదరించు దాని యంతము తెలియుము

అంటూ మనస్సులో ఆలోచిస్తే కులమతభేధాలను లెక్కింపరాదని తెలుస్తుందని వివరించాడు.

కర్మపద్ధతిని వివరిస్తూ వేమన్న పూజ ఎలాంటిదైనా బుద్ధియే ప్రధానమని ఈ పద్యంలో తెలిపాడు.

మూఢభక్తిచేత ముక్కంటి పూజింప
మున్నుబోయవరుడు ముక్తుడాయె
పూజకేమి? తనదు బుద్ధి ప్రధానము.

సర్వప్రాణులను సమానముగా చూచువాని పద్ధతిననుసరించినవాడె యోగి అన్నాడు.

సకలజీవములను సమముగానుండెడి
యతని క్రమము దెలియునతడె యోగి
అతడు నీవెయనుట యన్యుండు కాడయా .

మోహపద్ధతిని వివరిస్తూ

ఆలు సుతులు మాయ, అన్నదమ్ములు మాయ
తల్లిదండ్రి మాయ, తాను మాయ
తెలియనీదు మాయ దీనిల్లు పాడాయె

అని అన్నీ మాయగానే వర్ణించాడు.

ప్రాణులందు శివుని భావింప నేఱుక
యోగమందురేల, నోగులార
యోగుమందుగలదె భోగమందున్నట్లు.

మూర్ఖులారా! ప్రాణికోటిలోని దేవుని ధ్యానింపలేక యోగం కావాలంటారేమి? భోగములను అనుభవిస్తూనే ముక్తిని పొందే అవకాశం మీకున్నదని తన యోగి పద్ధతిని ఆయన తెలిపాడు.

బ్రహ్మ స్వరూపాన్ని తెలుపుతూ

కనుల చూడబడని కలుష విదూరుని
మనమునందు జేర్చి మరులుకొనక
తనకు ముక్తిలేదు తలపులు మెండైన
విశ్వదాభిరామ వినురవేమ.

దృష్టికి గోచరించని భగవంతుని మనస్సున నిల్పి కోరికలు విడిచియుండక పెక్కు తలంపులతో ఉండినచో ముక్తి లభించదు. ★

ఇదా నీ ప్రసాదం?

గవరసాన సత్యనారాయణ

ఆకలితో, కోరికతో
మొద్దు నిద్దురతో
సతమతమవుతున్న నేను
ప్రార్థించాను నీ ప్రసాదం కోసం

ఆకలిని జయించి అమృతుడను కావాలని
కామాన్ని జయించి కీర్తికాంతుడను కావాలని
నిదురను జయించి అనిమేషుడను కావాలని
కోరినా పుట్టించావు రక్తమాంసాల ముద్దగా !

అజ్ఞానం నుండి జ్ఞానానికి
అంధకారం నుండి వెలుగులోనికి
మృత్యువును జయించి అమరలోకానికి
పోవాలని ప్రార్థించాను ప్రభూ.

జ్ఞానానికి బదులు ఇన్‌వెన్షన్
అంధకారానికి అంతం లైటింగ్
అమృతానికి బదులు క్లోనింగ్
ఇచ్చావు నీ వరప్రసాదంగా !

పుణ్యభూమి కోసం
పడవ ఎక్కిన కొలంబస్‌ను
ప్రాచ్యులు లేని పుడమికి పంపినావు
పుత్తడి సీమరా మార్చినావు !

అమితభోజనం
నియమరహిత కామం
శక్తివంచకులకు ఫలం
పశ్చిమాన వెలసిన స్వర్గం !

పుణ్యభూమిని వదలినపుడు
ఏమని ప్రార్థించాను?
ఇదా నీ ప్రసాదం
ధనరాశులు, మాదకద్రవ్యాలు, తుపాకీలూ !

(అట్లాంటా తెలుగుసాహితీ సదస్సులో
5/24/98 తేదీని చదివినది)

Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

Middlesex Pediatrics
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

(908) 754-6556

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

Office Hours By Appointment

136-30 Sanford Avenue, Suite B
Flushing, NY 11355

(718) 358-3100

Mala Corals

Corals ◆ Jades ◆ Pearls
(All precious & semi-precious beads & stones)

Vijitha Reddy
Phone: (718) 739-1875
Fax: (718) 206-3922

By Appointment Only in New York, U.S.A.

The Advantages of Professional Money Management

Investment Consulting Services

Now, individual and small retirement plan investors with assets of $100,000 or more can take advantage of Dean Witter's Investment Consulting Services. Our programs offer you professional money management with the same benefits afforded to institutional investors.

Whether you are an individual investor or the administrator of a trust or employee benefit plan, contact us to find out more.

ViJAY GAVINI
Account Executive, Investments
(800) 347-5018 DEAN WITTER

© 1997 Dean Witter Reynolds Inc. Member SIPC

H.E.L.P. FOUNDATION

11 Patterson Court, Holmdel. NJ 07733

Supporting Orphans

HELP US TO HELP HER



LAKSHMI - 8 YEAR OLD

PLEASE VOLUNTEER YOUR CHILDREN & YOUR FRIENDS' CHILDREN FOR FOURTH ANNUAL WALK-A-THON

September 13, 1998
Sunday, 9AM - 1 PM
(First Sunday after Labor Day)
In Howell, NJ

ORPHANAGE MANAGED BY CHINMAYARANYAM, INDIA
(affiliated with Chinmaya Mission)

Please call for your Walk-A-Thon sign up packet.

SPONSOR AN ORPHAN CHILD - It costs 69 cents a day.
$21 a month. $250 per year.

You can donate thru Tri-State Unitedway using Pay-Roll deduction plan.

Unitedway Donor Choice Code: 025122

(Unitedway campaign starts in October, 1998)

Sign up for AT&T 5% donation on your international calls.

It costs you nothing. But you need to sign up.
Please call 800-426-0015 X1131. Give HELP Foundation Code: 10533

"HELP made huge difference in many children's lives, but many more desperately need our help. --- I am anxiously waiting to participate in the next Walk-A-Thon"

---- Arthi Sowrirajan, 8th Grade

"We all want to do something 'good' with our lives. "What can I do?" many of us say. "I don't have time to help!" many of us think. " I am not rich enough to change a life!", some of us conclude. You have to be neither rich nor need lot of time. You just need some will power to do it. Come and experience the feeling of immense satisfaction by walking to help the orphan kids."

---- Nishi Kanukollu, 10th Grade

"I felt good about doing my share to help orphan children grow up in a caring environment."

---- Arun Gurunathan, 4th Grade

"We visited the orphanage at Chinmayaranyam. We are very much impressed by the activities and services provided at the orphanage. It is our belief that the funds raised by the HELP Foundation are well spent for the orphan children."

---- Sathyvathi & Ramachandra Murthy Challa

For Walk-A-Thon sign-up packet & further information, please call:

Radha Kasinathuni: 973-366-2177 (after 7:00 PM)
Ram Mani: 908-563-4597
Madhavi Polepalle: 732-264-7422

ALL DONATIONS ARE TAX DEDUCTIBLE

ప్రస్తుతం వస్తున్న

సినిమాల్లో స్త్రీ పాత్రలు

-వేముగంటి శుక్తిమతి

"ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూల వర్షాన్ని కురిపిస్తారు" అనే ఆర్యుల సూక్తిని మనసా, వాచా కర్మణే వమ్మిన ధర్మ భూమి మనది. ప్రాచీన కాలం నుండీ మనదేశం పేరెన్నిక గాంచడానికైనా, మన సాంప్రదాయ సంస్కృతులు ఉన్నత శిఖరాలధిరోహించడానికైనా కారణం స్త్రీ. స్త్రీని ఆదిశక్తిగా, ప్రకృతిమాతగా ఇంకా భూమాతగా అనేక రూపాల్లో ఆరాధించి అవసరమైతే సృష్టినే, సూర్యచంద్రులనే, యముడి గమనాన్నే ఆపివేసిన పవిత్ర గాథలతో తరించే చరిత్ర మనది. అలాంటి స్త్రీ, నేటి సినిమాల్లో ప్రకృతిని వికృతిగా మార్చేస్తుంది. ఆధునికత పేరుతో సంస్కారాన్ని కుసంస్కారంగా, ప్రణయం పేరుతో ఏవగింపు కలిగే శృంగార విలాసాలతో, జుగుప్స కలిగే అర్ధనగ్న అలంకారాలతో ఎంతో ఉన్నతమైన స్త్రీత్వాన్ని గౌరవాన్ని మంట కలుపుతున్నాయి. నేటి సినిమాల్లో స్త్రీ పాత్ర పోషణలో భావంలేదు. పైగా అర్థంకాని హావభావాలతో, వగ్గాలంకారాలతో యువతులెందరివో పెడదారిని పట్టిస్తున్నాయి. మన సంస్కృతి, కట్టు, బొట్టూ వేషభాషలను ఇతర దేశాల వాళ్ళు ఎంతో గౌరవిస్తుంటే అవి మనకు వెగటు. వర సంస్కృతీ వ్యామోహంలో పడి స్త్రీ పురుష భేదం కూడా తెలియని వేషాలతో తెరమీద ప్రత్యక్షమయ్యే స్త్రీ పాత్రలు ప్రేక్షకులను ఎండమావుల వెంట పరుగెత్తిస్తున్నాయి. క్షణికోద్రేకాలకు దోహదం చేస్తున్నాయి. కుటుంబసభ్యులంతా సినిమా చూడగల్గే పరిస్థితి లేకుండా చేస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే స్త్రీమీద స్త్రీకే అనవ్యం కలిగే స్థితిని కల్పజేస్తున్నాయి. అంతేకాకుండా నేటి సినిమాల్లో స్త్రీ పాత్రలు కొన్ని గయ్యాళిగా, మగవాళ్ళను నిర్లక్ష్యం చేస్తున్నట్టుగా, భర్తతో వండిస్తున్నట్టుగా నటించి ప్రేక్షకుల పాగడ్తల కోసం ఆశిస్తున్నారు. కాని, తద్వారా తమ వ్రేలుతో తమ కన్ను పొడుచుకుంటున్నామని తమకినికికే ఉపద్రవం కల్గించుకుంటున్నామని మర్చిపోతున్నారు. సినిమా రంగమనేది అశేష జనాన్ని నమ్మార్గంలో పెట్టగలిగే ఏకైక దృశ్యసాధనం. అందులో ఎంతమాత్రం అనుమానం లేదు. అట్టి విలువైన ప్రచార సాధనం ద్వారా స్త్రీ పాత్రలు నవ సమాజానికి చాటిచెప్పే కాలమావ పరిస్థితులనుబట్టి స్త్రీజాతి ఎదుర్కొంటున్న రకరకాల సమస్యలను, అన్యాయాలను ఎదిరించగలిగే నన్నివేశాలతో మార్గదర్శకాలు కాగల్గాలి. అవర్ధాలను కల్గించే పాత్రలను పటించుటకు నసేమిరా అంగీకరించకుండా వుండగలిగితే అలాంటి నటులు స్త్రీ గౌరవాన్ని పెంచిన వాళ్ళవుతారు. అలాంటి నన్నివేశాలను నవరించగల్గితే స్త్రీ జాతినే ఉద్ధరించిన వాళ్ళవుతారు. నటనే కదా అని అనుకోకుండా తమ నటన ప్రేక్షకుల జీవితాలకో ఘటన అని నేటి సినిమాల్లో నటించే స్త్రీ పాత్రధారులు మనసారా నమ్మి తమ వంతు భాద్యతలను స్వీకరించి నేటి సమాజానికే కాక భావి తరాల వారిని కూడా ఉద్ధరించడానికి దోహదపడితే ఏ సంస్కర్తలకన్నా, సమాజ శ్రేయస్సులకన్నా గొప్ప సేవలను అందించి అలాంటి తారలు ధ్రువతారలుగా కీర్తి కెక్కుతారు. అలాంటి తరుణం కోసం ఆశిద్దాం....

- పులగం చిన్నారాయణ

ముదితల్ నేర్వగరావి విద్య కలదే ముద్దార నేర్పించనవ్ అని మన పెద్దలు ఏ సందర్భంలోఅన్నారోగానీ,సినిమాల పరంగా చూసుకుంటే నేటి మన పినిమాల్లోని స్త్రీ పాత్రలు పురుష పాత్రలకన్నా రెండాకులు ఎక్కువ చదివినట్టుగానే కన్పిస్తూ ఫైట్లు, డ్యాన్సులు, రొమాన్సులు, బీభత్సాలు, బట్టలూడదీసి వెండి తెర మీద తమ అందాలను ఆరబెట్టడం లాంటివి చేయడంలో ప్రావీణ్యం కనబరుస్తున్నారు.

ఒకనాడు ఏడువుగొట్టు పాత్రలకే పరిమితమనుకున్న స్త్రీలు నవరసాలు పండిన అన్నీరకాల పాత్రలకూ సై అంటున్నారు. సినిమాలకు 'సెంటర్ ఆఫ్ అట్రాక్షన్'గా విలుస్తున్నారు.

సినిమాల్లోని స్త్రీ పాత్రల పరిణామ క్రమాన్ని పరిశీలించుకుంటూ పోతే ఎన్నో ఆశ్చర్యకరమైన మార్పులు కనిపిస్తాయి. కేవలం హావభావాలతోనే తమ పాత్రలకు నిండుదనం తేవడం వల్లనే అంజలీదేవి, సావిత్రి లాంటి తారామణులను ప్రజలు ఈనాటికీ గుర్తు చేసుకుంటున్నారు. ఆ రోజుల్లో కూడా బి.సరోజాదేవి, కృష్ణకుమారి, దేవిక లాంటి వాళ్ళు గ్లామర్ హీరోయిన్స్‌గా చెలామణి అయ్యారు. పోయగానికి పోయగల, ప్రతిభకు ప్రతిభ చూపించారు. అంతే తప్ప ఈనాటి హీరోయిన్లలాగా ఏనాడూ బరితెగించలేదు. ఆ కాలంలో మాస్ జనం కోసం జయమాలిని, హలం, ఎల్.విజయలక్ష్మి వంటి డ్యాన్సర్లతో ఒక వ్యాంప్ సాంగ్ సినిమాల్లో పెట్టారు. వేటి కాలంలో అట్టువంటి డ్యాన్సర్లే అవసరమే లేకుండా అన్నీ హీరోయిన్లే చేస్తున్నారు. విదేశీ సంస్కృతిని ఆధారం చేసుకుని మహిళా చైతన్యం అంటూ సినిమాల్లో విచ్చలవిడితనం విపరీతంగా బాధ్యంగా పరిణమించింది. అందల మెక్కాలనే అత్యాశతోనో లేక మరిన్ని చాన్సుల కోసమో వగ్గంగా నటించడానికైనా వెనుకాడడం లేదంటే సినీ తారల్లో ఎంత మార్పు వచ్చిందో మనకర్థమవుతుంది.


సినిమాల ద్వారా లిప్‌స్టిక్‌ల సంస్కృతి సల్లెటూర్లకు ప్రవేశిస్తున్నది. ఆడదాన్ని వంటగదికే పరిమితం చేస్తున్నారంటూ భారతీయ సంస్కృతిని దుమ్మెత్తి పోసేవారంతా ప్రస్తుతం వస్తున్న సినిమాల్లోని (అర్ధ) వగ్గదృశ్యాలు, గాఢ చుంబనాలు, వేడి కౌగిళ్ళు, సెక్సర్ సైజుల స్టెప్‌ల్లో అద్భుతంగా రాణిస్తున్న స్త్రీల గురించి పట్టం చుకోరేం? ఒకభర్తకు ముద్దురు భార్యలుగా కూడావుండటాన్ని స్త్రీ పాత్రలు సమర్థిస్తున్నాయి. ఐశ్వర్యం కోసం ఇల్లాలు కూడా వెలయాలు కావచ్చునని హితోక్తులు చెబుతున్నాయి. స్త్రీ,పురుష సంబంధాలు ఎంతో గుట్టుగా వుండాల్సినవి పురుషునితో సమానంగా స్త్రీ కూడా ఆ సంబంధాలను బహిర్గత పరచడానికి సిద్ధమౌతున్నారు.

దృశ్యరూపంలోనే గాక వాక్ రూపంలోనూ అశ్లీలాన్ని ప్రదర్శించడానికి స్త్రీ పాత్రలు పిగ్గు పడడంలేదు. సినిమాల్లో స్త్రీ పాత్రలు గ్లామర్, డాన్స్‌గానే పరిగణింపబడుతున్నాయి.

స్త్రీ సమస్యలంటూ కథాంశాలూ, టైటిల్స్ గుప్పిస్తూ స్త్రీ పాత్రలు చేత బూతు పురాణాలు వల్లిస్తున్నారు. కొన్నాళ్ళకు బికినీలతో ఆడవాళ్ళు వంట చేసే సీన్లు మన సినిమాల్లో ప్రత్యక్ష మౌతాయంటే నమ్మక మానరు.

పరభాషా నటీమణుల జోరు అధికమవడంతో స్త్రీ పాత్రలు దిగజారిపోతున్నాయ్. సినిమాల్లో క్వాలిటీతో పాటు హీరోయిన్ల దుస్తులు కూడా తరిగిపోతున్నాయి. సింగిల్ మీనింగ్ డైలాగ్‌లను నిర్భయంగా వల్లెస్తున్నారు. హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాలని డబ్బా కొట్టుకుంటూ సమాజంలో ఎన్నడూ జరగని, ఎవరూ చూడని విచిత్రాలని ప్రేక్షకులకి చూపించి స్త్రీలంటే అవహేళన కలిగేలా చేస్తున్నారు.

నేటి సినిమాల్లో స్త్రీ పాత్రల స్థాయి ఏమిటి? ప్రజల మనస్సులు వారి గురించి ఏ రకంగా ఆలోచించే స్థితిలో వున్నాయి? ఇవన్నీ చాలవూ? - సినిమారంగంలోని స్త్రీ పాత్రల కథాక మీషు పాఠకులకు 70ఎం.ఎం.డాల్బీ సౌండ్‌లో చెప్పడానికి.



జనరల్ మేనేజర్: జీవితంలో నువ్వు ఆఫీసు పని సరిగా చేసినరోజు ఒక్కరోజైనా వుందా! కనీసం ఎవరికైనా మేలు చేసే పని ఒకటైనా చెయ్యి.

క్లర్క్: మీ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాను సార్!

-ముద్దా రమణమూర్తి

పాపం ప్లాస్టిక్ సర్జన్

ఒక రాజకీయ నాయకుడి ఫేస్ మీద ఎవరో ఏసిడ్‌పోశారు. ప్లాస్టిక్ సర్జన్ దగ్గరకెళ్ళి ఫేస్ బాగు చేయించుకున్నాడు.

"మీ మిగతా సగం ఫేజు మళ్ళీ వచ్చినప్పుడు ఇస్తా" అని చెప్పేసి వెళ్ళిపోయాడు పొలిటీషియన్. వారం రోజుల తర్వాత పొలిటీషియన్ డాక్టరు దగ్గరకెళ్ళాడు. అతని ఫేస్ ఎంతగా మారిపోయిందంటే డాక్టరు అతన్ని గుర్తు పట్టలేక "ఎవరు మీరు?" అని అడిగాడు. అంతే జేబులో డబ్బులు తడిమి చూసుకొని ఆనందంగా వెనుదిరిగాడు పొలిటీషియన్.

- డా. యశస్వి

దేవతలు

కె.కె. రఘునందన

నర్సిమ్మకు దిగులే దిగులు....

అతని దృష్టిలో జీవితమొక వైకుంఠపాళి. సంసారమొక సాగరం. అన్న అవగాహన వెన్ను తట్టినాక క్షణ క్షణం భయంకర నరకమే.

ఎదగటానికి సిద్ధంగా కూచున్న సీతిగుంటు....ఖళ్ళు ఖళ్ళుమని దగ్గే ముసలి తల్లి మునెమ్మ...నిర్విరామంగా బరువు బాధ్యతలు గుర్తు చేస్తూ చెళ్ళున కొరడాతో చరుస్తున్నాడు.

ఈ రోజు ఎలా నెట్టుకు రావాలో తెలీని అయోమయంలో వున్నాడు నర్సిమ్మ.

దేవుడు తనకు చాలా అన్యాయం చేసాడనిపిస్తుంది. అందరిలా ఏ కూలికి నాలికీ వెళ్లే అలవాటుకు యిచ్చ గించని బొమ్మలు వేయటమవే కళని తండ్రి వారసత్వంగా సరఫరా దాన్ని పట్టుకునే వేళ్లాడాడు నర్సిమ్మ.

తండ్రి మరణంతో దిక్కులేని తనకు వడిరోజే గతయ్యింది.

రంగురంగుల సుద్ద ముక్కలు – హస్త నైపుణ్యంతో మన్నటి తారోడ్డు మీద అనేక చిత్రాలై భాసిల్లాయి. వలయాకారమై జనం మూగేవారు. 'ఓహో! అంటే ఓహో!!అనటం....దయ గలిగిన వాళ్లు దక్షిణ వేసేవారు. దేవుడి బొమ్మలు కాబట్టి దణ్ణమెట్టి మరీ...

ఒకసారి రంజీ హాలు దగ్గర....మరోసారి మూడు లాంతర్లు ఇంకోసారి మయూరీ జంక్షన్.....

కట్టం తీరే ఆదాయం కుటుంబానికి సరిపోయేది. సరిగ్గా అవ్వడే నర్సిమ్మ ఆడాయానికి గొడ్డలి పెట్టయ్యింది. ఒక రోజు నర్సిమ్మ న్యూపూర్ణా హాలు దగ్గర వీరాంజనేయుడి బొమ్మ వేసాడు. తంగ్ తంగ్ మంటూ ఒకటే వాణాలు. చిందర వందరగా పడ్డ వాణాలు ఏరుకుంటుంటే వేలమీద లాఠీ తాటిస్తూ ఎర్రటోపీ నిలబడింది.

"కలక్సన్ బాగానే వున్నట్టుందే...మా కంటే నీ బిజినెస్సే బాగున్నట్టుంది. సదుపులేని వ్యాపారం.....మరి వాకు రావల్సిన వాటా....."అని వ్యంగ్యంగా నవ్వుతూ చూసాడు.

విషం వెలిగిక్కిన నవ్వు..

ఇంతవరకు నర్సిమ్మ నమ్మింది తన కళను.....వ్యాపారంలాంటి భావనకు రాలేదు. కడుపు నింపడానికి కాసిన్ని మెతుకులు పెట్టే దైవం...

అవే భావాలు వ్యక్తం చేసాడు.

ఎర్రటోపీ ఎర్రగా చూసింది. నర్సిమ్మ ప్రమేయం లేకుండా నగం పొర్లుకుంది. ప్రతిమాలినా ఫలం దక్కలేదు.

సరిగ్గా ఆ రోజు మొదలుగా రాత్రి ఎనిమిదియ్యేటప్పటికీ తంచనుగా వాలే వాడు జమాను. కర్కోటకుడిలా నెత్తిన కూచువేవాడు.

ఒక్కోసారి సేతి గుంటచేత ఎవరూ లేనివ్వడు డబ్బులు ఇంటికి నడిపేవాడు. కాని ఒకరోజు మాత్రం జమాను చేతికి సేతి దొరికిపోయింది. దాన్ని ఈడ్చుకెళ్లాడు. ఆరోజు ఆదాయం పోయినా గుండెలల్లాడలేదు గాని సేతిని ఒళ్ళంతా తడిమాడని తెలిసినవ్వడు జమానుమీద ఎడతెగని అక్కసు చెలరేగింది.

కాని పోలీసులతో తగవు తమబోటి వాళ్లకే మువ్వని తెలిసి లోలోపలే దిగమింగేసాడు.

అలా అలా గడ్డలెత్తుకుపోతున్న ఆదాయం, ఎదిగిన పాపానికి కుర్రాళ్ల కైవు కళ్లకి బలైపోయిన సేతి, ఆసుపత్రి రంగునీళ్లకి తగ్గని మునెమ్మ దగ్గు...వీటన్నింటి మధ్య నర్సిమ్మ తెరగలి దిమ్మలో బియ్యం గింజల్లా నలిగిపోయాడు.

రోజులు మారుతున్నాయి.

రోడ్డు మీద రద్దీ మునుపటి కంటే హెచ్చింది.

రకరకాల షావులు వెలిసాయి.

జనం ఎవరి గొడవలో వారుంటున్నారు.

దేవుడి బొమ్మలు చూడ్డం, దణ్ణం పెట్టడం, దక్షిణ వేయటం వంటి ఆనవాయితీలకి తిలోదకాలిచ్చేసారు. కాస్తో కూస్తో డబ్బు లొచ్చినా సుద్ద ముక్కల మదువుకే సరిపోతోంది. జమాను బాధ ఎలానూ వుంటోంది. ఏమైనా ఎదురు మాట్లాడితే ట్రాఫిక్‌కి అడ్డుగా వుందని ఆటంకం ఏర్పరచి తగిలేస్తున్నాడు.

నర్సిమ్మ ఆరోజు కూడా యధాప్రకారం బాలాజీ హాలుదగ్గర సరిగ్గా రింగు రోడ్డుదగ్గర వెంకటేశ్వరుడి బొమ్మ పెద్దగా వేసాడు.

వాలుగు డబ్బులు పోగవటం ఖాయమనుకున్నాడు. ప్రొద్దు నాటారే దాకా వున్నాసరే ఆ రోజుకి పొయ్యిలో పిల్లిని లేపలేని పరిస్థితి ఎదురు కాబోతోందని గ్రహించాడు.

నిరాశగా కదిలాడు నర్సిమ్మ.

రంజని హాలు దగ్గర చాలా మంది జనం మూగివున్నారు.

ఏమిటైందంటే ఏమిటైందని ఒకరొకరే ఎగబడుతున్నారు. ఎవరి మధ్యనైనా ఘర్షణగాని, లేదా ఎవరికైనా యాక్సిడెంట్‌గాని జరిగిందేమోనని నర్సిమ్మ కూడా దూరాడు గుంపులోకి.

నర్సిమ్మ కూడా ఆదృశ్యాన్ని తిలకించాడు.

"సూపర్ కదూ!"

"బ్యూవ్ చేయలేదేంటి చెప్మా!!"

"మరీ బరితెగించారు థూ....నీయవ్వ..."

"ఆ ఫోజు-లో....వారెవ్వా యమ ఇదిగా వుంది గురో!"

తలోకరూ తలో విధంగా అనుకుంటూ వెళ్తున్నారు.

అక్కడి వాతావరణం చూసాక నర్సిమ్మలో పరపళ్లు తొక్కిన ఆనందం... పారవశ్యం...

మరునాడు తన మనసులో డిపిరి పోసుకున్న కోరికను తీర్చుకున్నాడు.

బాలాజీ సెంటర్‌లో....నర్సిమ్మ చేతిలో సుద్ద ముక్కలు అనేక విన్యాసాలకు అలవాలమై ఎన్నో రూపాలను రూపుదిద్దసాగాయి.

నర్సిమ్మ బొమ్మలు చూడ్డానికివ్వడు జనం వెంపర్లాడుస్తున్నారు...వెర్రెక్కిపోతున్నారు.

అతనిలో కళాకారుడు ఇవ్వడు అందరి కళ్లల్లో ప్రతిబింబిస్తున్నాడు. జనం నీరాజనాలర్పిస్తున్నారు.

ఇంతకాలం నర్సిమ్మ దేవుళ్ల బొమ్మలు వేసినా అతన్ని ఏ ఒక్క దేవుడు కనికరించలేదు.....కాని అతన్ని ఈ రోజు కాపాడ్డానికి ఎందరో దేవతలు నేలదిగి వచ్చారు. వారి పుణ్యమాని బ్రతుకు సాఫీవ పడింది.

గాడి తప్పిన బండి కాలేదు.

ఇవ్వడతనికి సేతి బెంగపోయింది.

మునెమ్మ దగ్గుకి కళ్లెం వేసాడు.

ఏ ఎర్రటోపీ వచ్చినా ఎంతో కొంత పేయగల ధీమా వచ్చింది.

ఒకరోజు – యధాప్రకారం నర్సిమ్మ జనానికి ఆరాధనీయమైన చిత్రాలను రోడ్డుమీద తీర్చిదిద్దుతున్నాడు.

ఆ రోజు నెలమీద వాలిన (శృంగార) దేవత మమతా కులకర్ణి అందంగా ఎక్స్‌పోజింగ్‌గా.....

జనం మూగారు.


చిల్లర రాలటం మొదలైంది.

నా గురించి

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కోడూరుపేట గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుడిగా జీవితం. ఆంధ్రజ్యోతి సంస్థకు చెందిన బాలజ్యోతి నిర్వహించిన బాలల కథల పోటీలో ఇదివరలో తృతీయ బహుమతి లభించింది. 1997 కథల పోటీలో నా కథ 'దేవతలు'కు ప్రైజు వచ్చింది. టెలిగ్రామ్ ద్వారా ఆ విషయం తెల్సుకుని హైదరాబాద్ రవీంద్రభారతిలో బహుమతిని స్వీకరించడం నా జీవితంలో మరపురాని అనుభూతి. ఇప్పటివరకూ 170 కథలు ప్రచురణ పొందాయి. నా కథకు బహుమతినిచ్చిన ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, సంపాదక వర్గానికి నా కృతజ్ఞతలు.

–కె.కె.రఘునందన
రామతీర్థం.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాసు) ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీ (1997) లో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ



NU DESIGNS

"where creativity blooms"

Parsippany, NJ

(973) 884-0885



Professional Decorating Service for Weddings, Parties & Special Events

■ Wedding Mandaps ■ Custom decorations & Backdrops ■ Exclusive Arches
■ Creative Aisle Props, Aisle Runner ■ Elegant fresh floral centerpieces
■ Hall decorations ■ Wedding garlands
■ Gajara, Corsages & Boutonnieres ■ Dance Stage Decorations

❑ ***Banquet Hall Facilities, Catering*** *with Unbeatable Wedding Mandap & Reception Package* ❑


❖❖❖❖❖❖❖❖❖❖❖

*****Specialized Decorations & Favors for Birthdays, Sweet 16, Showers & Anniversaries*****

"Unique Parties, Plus..." Offering Largest Selection Of Balloons (Including, of latest summer movies), Balloon Columns & Arches, Sensational Centerpieces, Custom Printing on balloons, Balloon Drops, Novel Theme Decorations, Hand-crafted Cake Top Decorations for all occasions & Decoration Rentals.

Experienced Designer & Decorator to guide you In making your special event, really Special!
Call Malini Chandrasekhar at (973) 884-0885 for a personalized consultation.

03980299



- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432

CALL SHANTA BHAT • 718-591-5154

మనపూజలు – ఆచారాలు –Answers to Questions

--పి. శ్రీనివాసరావు, Clarkstown, NY

1. పచ్చని ఆకులు – CO_2 ని పీల్చి ఆక్సిజనుని వదులుతాయి. (అందం, అలంకారం, ఆరోగ్యం) ఆకుపచ్చ రంగు కళ్ళకు చల్లదనం, సౌమ్యము.

2. పేడ క్రిములను చంపి ఇంటిని రక్షిస్తుంది.

3. పక్షులకు, చీమలకు ఆహారం, ఇంటిని కాపాడుతాయి – భూతయజ్ఞం.

4. పసుపులో క్రిములను నాశనము చేసే శక్తి వుంది (కుంకుమ పసుపుతోనే చేస్తారు) పాదాలకు పసుపు, శరీర ఛాయ మెరుగు పడుతుంది. అనవసర కేశాలను నిర్మూలిస్తుంది.

5. భగవధ్యానానికి, చింతనకు ఏకాగ్రత అవసరం, జ్ఞానేంద్రియాలను సంతృప్తి పరిచేవి దివ్యసుందర విగ్రహములు; పూజ పుష్పాలు కన్నులకు; గంటారావం, మంత్రోచ్చారణ చెవులకు; తీర్థప్రసాదములు, నామ సంకీర్తనలు నోటికి; ప్రదక్షిణము, నమస్కారము, గంధపు సేవ, పూలమాలలు, ముగ్గులు ఇవి కర్మేంద్రియాలకు కావలసినవి.

6. చేతులు జోడించినపుడు కుడిచెయ్యి ఐదు వేళ్ళు, ఎడమ చెయ్యి ఐదు వేళ్ళు కలసి ఈ పది వేళ్ళు ఐదు జ్ఞానేంద్రియాలకు, ఐదు కర్మేంద్రియాలకు సంకేతం. వీటిని కలపడంతో సర్వము దైవమునకు శరణాగత భావము తో అర్పణ కావించడమే. నా + మమ ... నాది అనేది ఏమి లేదు, అంతా నీదే స్వీకరించు అనే భావం, ఇంతేకాక 'తత్వమసి అనే నిత్య సత్యాన్ని గుర్తు చేస్తుంది. ఏకమేవ అద్వితీయం బ్రహ్మ...'

7. అలుముకున్న చీకటిని తొలగించి, మనలోని అజ్ఞానాన్ని, అంధకారమును పోగొడుతుంది. జ్ఞానజ్యోతికి –వైరాగ్యమనే ప్రమిద, భక్తి అనే తైలము, చిత్తైకాగ్రత అనే వత్తి, తత్వజ్ఞానమనే అగ్గిపుల్ల అవసరం. అహంకారం మమకారములను దూరం చేస్తుంది. అంటే అందరికి జ్ఞానమనే ప్రకాశమును సమానంగా అందిస్తుంది. చంచలత్వమనే గాలి తాకిడికి వూగుతుంది. అందోళన కనిపిస్తుంది. రాగద్వేషములనే వీటిబొట్లు జ్యోతిమీద పడినపుడు అలజడ కలిగిస్తుంది. కోరికలు, మమకారము అనే పగను వదులుతుంది.

8. ఒంకారమునకు శబ్దబ్రహ్మమునకు ప్రతీక. ప్రేమ తరంగముల నాదము యొక్క ప్రతిధ్వని పూజా సమయములో ఏ ఇతర శబ్దములు, మాటలు చెవిని పడకుండ, పవిత్రభావములను నిలుపుట చిత్తైకాగ్రతను చేకూర్చుట భక్తిభావములు స్థిరపరచుట దీని ప్రయోజనములు.

9. పరిమళమును వెదజల్లుతూ తాను హరించిపోయి వెలుగుతూ అనంతవాయువులో కలిసిపోతుంది. తనది అంటూ ఏమి మిగల్చదు. అంటే అహంకారమును హరింపజేసుకుని సుగుణములనే పరిమళమును వెదజల్లుతూ జీవితకాలము గడిపి భగవంతునిలో లీనమవమని అర్థము. 'నాది అంటూ ఏమీ లేదు' అన్న భావన కలిగిస్తుంది.

10. కొబ్బరికాయ మానవ శరీరానికి ప్రతీక. తమోగుణ ప్రవృత్తులనే పీచుని తొలగించి, అహంకారమును రాగద్వేషములు అనే రజో గుణ తత్వములను, వివేకమనే రాతి మీద బద్దలుకొట్టి, అప్పుడు సుద్ధ సాత్వికమైన తత్వముతో కూడిన హృదయమును భగవంతునికి అర్పణ చేయుట.

11. భగవంతుడు మధుర హృదయుడు మధురత్వమనేది దివ్యత్వమునకు చిహ్నము. 'నయనం మధురం, అధరం మధురం '

12. కలశము మానవ దేహమునకు ప్రతీక. కలశములోని నీరు ప్రేమ జలము దివ్యత్వమును సూచించును. ఆకుపచ్చని ఆకులు జీవిత తత్వమునకు ప్రతీక. కొబ్బరికాయ హృదయ గ్రంధికి చిహ్నము. అంటే మనము త్రిమూర్తులను శాస్త్రోక్తంగా ఆహ్వానిసున్నాం.

13. దేవాలయము దేహమునకు ప్రతీక. సాధారణంగా 3,5,7 ప్రాంగణములతో కూడి వుంటాయి. కనీసం 3 ప్రాంగణాలైనా వుంటాయి. ఇవి మూడు శరీరములకు ప్రతీకలు. స్థూల, సూక్ష్మ కారణ శరీరములు. గర్భగుడి పరమాత్మకు నిలయము.

14. విష్ణాలయమున గరుత్మంతుడు – భక్తునికి, భక్తి శ్రద్ధలనే రెండు బలమైన రెక్కలు అని అర్థం. వినాయకుని వాహనం ఎలుక. వాసనమయ జంతువు. మానవుడు కూడ విషయ వాసనలచే బంధితుడు. శివలింగం ముందు నంది మానవునిలోని పశుత్వమును చూపును. ధర్మాచరణను చూపించును. అది జీవాత్మకు ప్రతీక. రామాయణములోని హనుమంతుడు మానవునిలోని చంచలత్వము, బుద్ధి కుశలత భగవంతునికి అర్పించమని హెచ్చరిస్తుంది.

15. ప్రదక్షణ అనగా కానుక, ప్ర – విశిష్టమైన, న – అనగా గుడిచుట్టు తిరగడం దీనికి 3 సార్లు 3 శరీరములకు అవతలనున్న ఆత్మను కానుకగా అర్పించడం అని అర్థం.

16. విష్ణువునకు తలసి – ఒక దళంలో 3 ఆకుల చేర్చి వుంటాయి. ఇవి మానవుని ప్రభావితుని చేస్తున్న త్రికుణ, త్రిగుణ, త్రికాలికములకు ప్రతీకలు. శరీరము అనే పత్రము బిల్వదళము వంటిది. త్రిగుణం, త్రిదశాకారం, త్రినే త్రటాదత్రయామినం. త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వాణం శివార్పణం.

17. దేవాలయ గోపురము దాని మీద కలశము, మానవునికి దేవుని నిలయమును గుర్తు చేస్తుంది. గుడి గోపురం కనిపించిన వెంటనే గుడి, గుడిలోని భగవంతుడు గుర్తుకి వస్తాడు.

18. గుడిలో గుడిలోని నదిలో 3 సార్లు స్నానం, 3 సార్లు ప్రదక్షిణం, 3 సార్లు తీర్థం, 3 శరీరములను శూచిస్తాయి. శుభ్రపరుస్తాయి. భగవంతుని ప్రసాదము అందిస్తున్నామని ఈ 3 తమోగుణము స్థూలశరీరమునకు, రజస్సు చంచలత్వమునకు, అహంకార మమకారములతో కూడిన సూక్ష్మ శరీరమునకు, సుద్ధ సాత్వికమైన నిర్మల, నిశ్చల తత్వమునకు.

19. తులసి క్రూరుడైన జలంధరుని భార్య, శ్రీమహావిష్ణువు భక్తురాలు, ప్రాణంపోయినా పతివ్రతగా శాశ్వతంగా చిరంజీవిగా నిలిచి పొమ్మని విష్ణువు వరమిచ్చాడు. శాస్త్రపరంగా తులసి తీర్థం ఆరోగ్యమునకు మంచిది. త్రిగుణములయొక్క ఏకత్వాన్ని నిరూపించేది. తులసి దళము భగవంతునికి అర్పిస్తాము.

20. గాఢమైన భక్తితో, సమ చిత్తముతో భగవంతుని ప్రతీకగా వున్న మంత్రము, ఇష్ట దైవము యొక్క నామము మనసులో విడువక ఉచ్చరించుటయే జపము. జా – చావు పుట్టుకలు, ప – పాపములను పరిహరిస్తుంది. జపమాలను చూపుడు వేలుతో పట్టుకొని దేవుని జపించినపుడు – ఏకాగ్రత, సాత్వికగుణం జీవునకు వస్తాయి.

– (శ్రీసత్యసాయిబాబా వారి 'దివ్య ప్రవచనములు' ఆధారంగా..)

Questions:

1. ద్వారాలకు తోరణాలెందుకు కడతారు?
2. ఇంటిముందు పేడనీళ్ళు ఎందుకు చల్లుతారు?
3. ఇంటిముందు బియ్యపు పిండి ముగ్గులెందుకు వేస్తారు?
4. ఇంటి గుమ్మానికి గడపకు పసుపు కుంకుమలు పెడతారెందుకు?
5. విగ్రహారాధనకు అంతరార్థ మేమిటి?
6. నమస్కారములో సంస్కారమేమిటి?
7. దీపం వెలిగించడ మెందుకు?
8. గంటను మ్రోగించడంమెందుకు?
9. కర్పూరంతోనే హారతెందుకు ఇస్తారు?
10. కొబ్బరికాయ కొట్టడంలో అంతరార్థమేమిటి?
11. నేవేద్యంలో తియ్యని పదార్థాలనే ఎందుకు నివేదన చెయ్యాలి?
12. ప్రతిపూజలో కలశ స్థాపన ఎందుకు చేస్తారు?
13. దేవాలయంలో ఎన్ని ప్రాంగణాలు ఉంటాయి? ఎందుకు?
14. విష్ణాలయంలో గరుత్మంతుడు, శివాలయంలో నంది, రామాలయంలో హనుమంతుడు, వినాయకుడి ముందు మూషికము ఎందుకు ఉంటాయి?
15. ప్రదక్షిణంలో అర్థమేమిటి? ఎన్నిసార్లు, ఎందుకు చెయ్యాలి?
16. విష్ణువుకు తులసి, శివునకు బిల్వ పత్రంతో అర్చన చేస్తారు, ఎందుకు?
17. గుడిగోపురం ఏమి గుర్తుకు తెస్తుంది?
18. గుడిలో అన్నీ మూడుసార్లు చేస్తారెందుకు?
19. తులసిమొక్క ప్రతి యింటిముందు ఎందుకు వుంటుంది?
20. జపమంటే ఏమిటి? ఎలా, ఎందుకు, ఎప్పుడు చేస్తారు?

Contest Winner : Radhika Sastry
Consolation Prize: Polepalli Madhavi
Honorable Mention: Shyamala Cheruvu; Lakshmi Yella

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

(732) (~~908~~) 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

The Telugu Fine Arts Society,Inc.
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

MEMBERSHIP APPLICATION FORM

From_____(Month/Year) To_____(Month/Year) (New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) _____ Last Name _____ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) _____ Last Name _____ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) _____ Maiden Last Name _____ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH _____ _____

_____ _____

_____ _____

ADDRESS: _____ Number Street Apartment No.

_____ City _____ State/Zipcode

PHONE: _____ Home (Member) _____ Office (Member)

_____ E-Mail _____ Office Phone (Spouse)

OCCUPATION: _____ Member _____ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: _____ DATE: _____

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Rao P. Potharlanka, 30 Conduit Street, Succusaunna, NJ 07876.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:_____

Name:_____

New Adress: Street:_____

City, State, Zip:_____

Phone & E -Mail:_____

Old Address: Street:_____

City, State, Zip:_____

Mail to: **TFAS, C/O Murali Kolli, 23 Sagamore Av. Suffern, NY 10901. Your cooperation is well appreciated.**

EIGHTY YEARS IN STANDING
(FPO # 201)

Available in All Stores on Oak Tree Road, Iselin & Edison and others in Piscataway and South Plainfield.

T.S.R & Co.,
GOKUL

OTHER VARIETIES ARE



CITRON
MANGO THOKKU
ONION
AVAKKAI
CHILLIES

SOLE DISTRIBUTOR

V.R.S. INTERNATIONAL - INC

Ph: (732) 819-0773 Fax: (732) 985-4799

For dealership enquiries, please contact:

VRS International, Inc.
15 Lenox Street
Edison, NJ 08817
Phone: (732) 819-0773, Fax: (732) 985-4799

0498/0399

Matrimonials..... August 1998

F98041035: Kamma parents are inviting suitable match for their USA raised, medican graduate daughter, 26 yrs old, 5'6", tall and fair complexion. Please call (732) 297-1960 or reply to the address below.

F98061043: Telugu Brahmin parents invite correspondence for their 25 year old US raised daughter currently in her third year medical school (US).She is fair, pretty, intelligent, funny and a vegetarian. Correspondence invited from attractive US raised professionals between 25-29 years with good sense of humor and a modern outlook on life. Non-smokers only. Please send photo with biodata to the address given below.

F98071052: Inquiries invited from educated grooms for America-raised pretty working bride, age 31, about 5' tall with enginering masters. Parents brahmins. Please call evenings (508 881-3968)

F98081061: Sister invites correspondence for her good looking sister-age 26 yrs, 5'6" tall,M.A., from engineers/or any professionals settled in USA or India. Please call 732-821-2395 or 732-767-1693, or send a recent photograph and biodata to the address given below.

F98081071: Telugu Brahmin parents invite matches for their 27 yr, 5'4" working daughter, from South Indian professionals. Please send the details to the address given below.

M98040845: Parents seek alliance for a US raised MD/MBA handsome son, 25, 5'11" fromUS raised South Indian professional girls only. Please respond with a photo and biodata to the address given below.

M98040854: Correspondence is invited for a South Indian Vysyadental surgeon working in Madras. 23 yrs, 5'7" from girls with H1 Visa/US citizens/Green card holders getting citizenship shortly. Please contact: (732) 264-7422.

M98050864: Marriage proposals solicited from educated girls for Aryavysya, fair, 32/5'9", permanent resident, working for a computer software company. Please send biodate and returnable photo to 2218 Ayreshire Dr. Lansdale, PA 19446.

M98060873: Sister invites correspondence for her cousin brother age 22, MSc in Maths, currently in Hyderabad acquiring computer-training skills. Bride shold be from Telugu Brahmin family, vegetarian, non-smoker, non-alcoholic, college degree or pursuing one, sect no bar, must be a US permanent resident or citizen. Pl call 973-778-1231.

M98070882: Alliance invited for a telugu brahmin, electronics engg. graduate girl with H1, working as a programmer, 28 yrs. 5' 1/2" , from parents of prospective groom in similar field, preferably telugu brahmins. Pl. send the details to the address given below.

M98070892: Inquiries invited from educated brides for America-raised MBA, well settled groom, age 31, 5'3" tall. Parents brahmins. Pl. call evenings: (508) 881-3968.

M98080901: 29, 5'11", Telugu brahmin, vegetarian, non-smoker, BS/MBA/MS, well settled computer consultant, Green card holder; seeks sincere, compassionate, well educated, fun loving girl with strong family values and a good sense of humor. Reply with photo.

M98080911: Correspondence invited from eligible brides for a 26 yrs old, 5'9", handsome Physiotherapist working as Chief Physiotherapist in Hyderabad for over two years. Interested parties can contact his father at 011 91 40 381 2277, FAX 011 91 40 371 3623. Other information can also be provided by calling (732) 463-0876.

M98080921: Telugu Brahmin mother seeks alliance for her Ph.D. Engineer son, 35, green card holder, tenured faculty in prestigeous mid-western university, from qualified vegetarian girls willing to relocate. Please send biodata with photo to the address given below.

Address for correspondence when the advertisers request to send to an address: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month.

Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: Serial number; Next digit: Number of times it appeared.

యువతీ

(On Graduation day)

యువతీ ! ఈ లలిత కవిత నీకేనే !

మాతపితల గూటిన పదునారు వరుషములు
చింతయే లేక గడిపితివి పసందుగా
పంచవన్నెల ప్రపంచము రారమ్మని పిలుతునే!
మాతల మాత శ్రీలలిత చేయూత నందుకొని వర్ధిల్లవే! ॥ యువతీ ॥

పరిపరి ప్రకృతులు పలకరించునే,
పరిపరి ప్రవృత్తులు పరిహసించును గూడ,
అలజడి లేక మానస సౌందర్యమే నీదె,
శక్తిమయ పార్వతి మాత చేయూత నందుకొని వర్ధిల్లవే ॥ యువతీ ॥

పంచేంద్రియముల దొంగాటలను అరికట్టవే,
పరువాల పరుగులకు ఆనకట్ట వేయవే,
విష్ణు మాయన బడక, ఎల్లలు దాటిపోక
స్థితప్రజ్ఞ, శ్రీ లక్ష్మి చేయూత నందుకొని వర్ధిల్లవే ॥ యువతీ ॥

తకధిమి, తందానతాన, కళలకు నిలయమై,
చదువుల కలలను శ్రద్ధా భక్తుల నిజముగ జేసి,
"మానవ సేవయే మాధవ సేవ" యని,
జ్ఞానలక్ష్మి సరస్వతి చేయూత నందుకొని వర్ధిల్లవే ॥ యువతీ॥

ఈ "సాయిలక్ష్మి" ఆశీర్వచనములు నీకు,
మాతలమాత శ్రీ లలిత చేయూత నందుకొని వర్ధిల్లవే ॥ యువతీ॥

-"సాయిలక్ష్మి"
Hamilton,OH.



Sekhar Vemparala MBA, CFP

American Express Finanical Advisors Inc.

Talk To Us About A Roth IRA. We *Might* Make A Convert Out Of You.

With all the media attention about the new Roth IRA, you might think converting to one is an automatic decision.

For many, a Roth conversion is a good move. But for others, a traditional IRA is still the way to go. So how do you decide?

At American Express Financial Advisors we can interpret the new rules — then help you determine what works best for you.

Call today for a free, initial consultation.

Financial advice for changing times.

Sekhar Vemparala MBA, CFP

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

(800) 437-8526

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

0198/1298



Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

Phone: (973) 423-4444
Fax: (973) 423-4459

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
Satyam Srikonda CTC
Shanthi Srikonda CTC

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency**
Representative

Member
ASTA
American Society of Travel Agents